# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 13-10-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:60 పేజీలు:6 వెల: రూ.1/-


## కాంట్రాక్టు ఉద్యోగినికీ ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందే: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): కాంట్రాక్టు ఉద్యోగినికీ ప్రసూతి సెలవులు ఇవ్వాల్సిందేనని ఢిల్లీ హైకోర్టు స్పష్టంచేసింది. ప్రసూతి సెలవులను నిరాకరించడం అమానవీయమని పేర్కొంది. కాంట్రాక్టు ఉద్యోగం అనే సాకు చెప్పి సెలవులను నిరాకరించడం ఆమె ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని తెలిపింది.ఢిల్లీ యూనివర్సిటీలో కాంట్రాక్టు పద్ధతిలో సహాయకురాలిగా పని చేస్తున్న ఓ ఉద్యోగిని ప్రసూతి సెలవులు తీసుకోగా.. ఆమెను యూనివర్సిటీ సర్వీస్ నుంచి తొలగించింది. దీనిపై ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ చంద్రధరి సింగ్ విచారణ చేపట్టారు. కాంట్రాక్టు ఉద్యోగం అయినంత మాత్రాన నోటీసులు లేకుండా ఉద్యో గం నుంచి తొలగించడం చట్టవిరుద్ధమ ని హైకోర్టు పేర్కొంది. వెంటనే ఆమెను సర్వీసులోకి తీసుకొని, నష్టపరిహారంగా రూ.50 వేలు చెల్లించాలని ధర్మాసనం యూనివర్సిటీని ఆదేశించింది.

## నార్త్‌ఈస్ట్ సూపర్‌ఫాస్ట్ రైలు ప్రమాద బాధితులకు 10 లక్షల పరిహారం

బుక్సర్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీహార్ లోని బుక్సర్ జిల్లాలో నార్త్‌ఈస్ట్ సూపర్‌ఫాస్ట్ రైలు పట్టాలు తప్పిన విషయం తెలిసిందే. ఆ దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. రైలు ప్రమాద బాధితులకు పది లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ఈ ప్రమాద ఘటన పట్ల ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు రైల్వేశాఖ తెలిపింది. ఈ ప్రమాదం పట్ల బీహార్ సీఎం నితీశ్ కుమార్(గ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతిచెందిన వారిని ఉషా భండారి, ఆకృతి భండారి, అబూ జైద్, నరేంద్రగా గుర్తించారు. ఢిల్లీ నుంచి అస్సాంలోని టిన్‌సుకియా వెళ్తున్న రైలు బుధవారం రాత్రి రఘునాథ్‌పుర్ వద్ద పట్టాలు తప్పింది. ఈస్ట్ సెంట్రల్ రైల్వే శాఖకు చెందిన రెస్క్యూ బృందం ప్రమాద స్థలానికి చేరుకున్నది.కాగ బుధవారం రాత్రి 9.53 గంటలకు రఘునాథ్‌పూర్ సమీపంలో ఢిల్లీలోని ఆనంద్ విహార్ నుంచి అస్సాంలోని కామాఖ్య జంక్షన్‌కు వెళ్తున్న నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని 21 బోగీలు పట్టాలు తప్పాయి ఈ దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మృతి చెందారు. మరో 70 మంది గాయపడ్డారు. దీంతో స్థానికులతోపాటు రైల్వే సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులను డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. క్షతగాత్రులను బ్రహ్మపుర్ దవాఖానకు తరలించారు. ప్రమాదం నేపథ్యంలో 21 రైళ్లను అధికారులు దారిమళ్లించారు.

## కోర్టు పర్మిషన్ తీసుకుని శిశువును చంపాలనుకుంటున్నారా?

**–అబార్షన్ కేసులు సీరియస్ ఐన సుప్రీంకోర్టులో సీజే డీవై చంద్రచూడ్**

న్యూఢిల్లీ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సుప్రీంకోర్టులో ఇవాళ సీజే డీవై చంద్రచూడ్ ఓ కేసులో సీరియస్ అయ్యారు. 26 వారాల ప్రెగ్నెంట్ పెట్టుకున్న అభ్యర్థన కేసులో ఆయన కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రెగ్నెన్సీ తొలగించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ పెట్టుకున్న రిక్వెస్ట్‌పై స్పందిస్తూ.. కోర్టు ఆర్డర్ ద్వారా పర్మిషన్ తీసుకుని శిశువును చంపాలనుకుంటున్నారా అని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రశ్నించారు. ఈ కేసులో శు క్రవారం మళ్లీ విచారణ చేపట్టనున్నారు.అబార్షన్ అపీల్ గురించి ఆ మహిళతో కేంద్రం తరపున లాయర్ మాట్లాడాలని సుప్రీంకోర్టు సూచించింది. సీజే నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నది. 26 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఓ మహిళా సుప్రీంలో పిటిషన్ వేసింది. ఇద్దరు పిల్లల తల్లి అయిన ఆమె ఇప్పటికే డిప్రెషన్‌తో బాధపడుతున్నట్లు ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. మానసికంగా, ఆర్థికంగా మూడవ శిశువును పెంచే స్థితిలో తాను లేనట్లు ఆమె ఆ పిటిషన్‌లో తెలిపింది.ఈ కేసులో అబార్షన్‌కు అనుమతి ఇస్తూ అక్టోబర్ 9వ తేదీన కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఎయిమ్స్ వైద్యుల బృందం మాత్రం అబార్షన్‌కు నిరాకరించారు. జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం బుధవారం ఈ కేసులో భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసింది. దీంతో ఆ కేసును ఇవాళ సీజే చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం టేకప్ చేసింది. రేపు మళ్లీ తీర్పు ఇవ్వనున్నారు.

## ఈసీ బదిలీ చేసిన పోస్టులకు ప్యానెల్ పంపిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఈసీ బదిలీ చేసిన పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ప్యానెల్ పంపింది. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున పేర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. నలుగురు కలెక్టర్లు, ముగ్గురు సీపీలు, 10 మంది ఎస్పీ పోస్టులకు, రవాణా, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల కార్యదర్శుల పోస్టులకు, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల కమిషనర్ల పోస్టులకు ప్యానెల్ పంపారు. ప్యానెల్ నుంచి ఒక్కొక్కరిని కేంద్ర ఎన్నికల సంఘం ఎంపిక చేయనుంది.వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ భారీ ఎత్తున సీనియర్ అధికారులను బదిలీ చేసింది. బదిలీ అయిన వారిలో కలెక్టర్లు, పోలీస్ అధికారులు ఉన్నారు. తెలంగాణలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల కలెక్టర్లతో పాటు 13 మంది పోలీసు అధికారులు ఉన్నారు.

## వేముల మంజులమ్మ మృతిపట్ల మంత్రి కేటీఆర్ సంతాపం

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటినిజం ప్రతినిధి) రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ మృతిపట్ల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సంతాపం ప్రకటించారు. వేముల మంజులమ్మ ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు కేటీఆర్. వేముల ప్రశాంత్ రెడ్డి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు కేటీఆర్.

గత కొద్ది రోజుల అనారోగ్యంతో బాధపడుతున్న మంజులమ్మ.. హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. కాగా, నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌లో శుక్రవారం ఉదయం అంత్యక్రియలు జరుగనున్నాయి. మంజులమ్మ మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

నేటి కందం– నేటికీ అందం

కలా ఘోర తిమడ్తులయందున
భూతి నప్పమేల నుండి ప్రజలను గావన
తొలుగ నా కతప్రజ్ఞాళిక
జాగుగ నమలగ తినంబు సుస్థిరతంబిరా!!

–రాధశ్రీ
సెల్:9494481210

( అక్టోబర్ 13 విపత్తు ప్రమాద నివారణ దినం..)

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాలి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, అక్టోబర్ 11:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని సార్ల రావులపల్లి తండాకు చెందిన 50మంది వరకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు గిరిజనులు మంత్రి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడప గడకు సంక్షేమ ఫలాలు అందుతున్నట్లు వివరించారు.

పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించి హ్యాట్రిక్ సీఎం చేయాలని కోరారు. ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి చిత్తుగా ఓడించాలని కోరారు. ఉద్యమ సమయంలో సీఎం కేసీఆర్ గిరిజన తండాలలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న అనంతరం అధికారంలోకి వచ్చిన అనంతరం సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.

500 జనాభా ఉన్న గిరిజన తండాలను ప్రత్యేక పంచాతీలు ఏర్పాటు చేసి వారి పాలనను వారు ఎలుకునే విధంగా చేసినట్లు చెప్పారు. గిరిజన తండాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. సర్పంచ్ రజిత ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి.మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, బాలునాయక్, డైరెక్టరు దేవీలాల్ నాయక్, రైతు సమన్వయ అధ్యక్షుడు క్రిష్ణరాంభూపాల్‌రెడ్డి.కాకి దశరథ ముదిరాజ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్,వలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## టికెట్ లేకుండా వందే భారత్ రైలులో ప్రయాణించిన పోలీస్.. ఆగ్రహించిన టీటీఈ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:సాధారణంగా పోలీసులు టికెట్ తీసుకోకుండా బస్సుల్లో ప్రయాణిస్తుంటారు. అయితే ఒక పోలీస్ అధికారి టికెట్ కొనుగోలు చేయకుండా ఏకంగా వందే భారత్ రైలులో ప్రయాణించాడు. గమనించిన ఒక ప్రయాణికుడు టికెట్ ట్రావెలింగ్ ఎగ్జామినర్ (టీటీఈ)కు ఈ విషయం చెప్పాడు. దీంతో ఆ పోలీస్‌ను టీటీఈ నిలదీశాడు. ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశాడు.

టికెట్ లేకుండా రైలులో ప్రయాణించడం శిక్షార్హమైన నేరమని తెలిసినా వందే భారత్ రైలులో ఎం దుకు ఎక్కారని ప్రశ్నించాడు. టికెట్ లేకపోతే బస్సులో వెళ్లాలని సూచిం చాడు. దీంతో ఆ పోలీస్ అధికారి టీటీఈకి నచ్చజెప్పేందుకు ప్రయత్నిం చాడు.కాగా, ఒక ప్రయాణికుడు తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో నెటిజన్లు భిన్నంగా స్పందించారు. టికెట్ లేకుండా ప్రయాణించిన పోలీస్‌ను నిలదీసిన టీటీఈని పలువురు ప్రశంసించారు. ఆ పోలీస్ అధికారిని సస్పెండ్ చేయాలని కొందరు డిమాండ్ చేశారు

## అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్: మంత్రి జగదీశ్ రెడ్డి

సూర్యాపేట, అక్టోబర్ 12: (నేటినిజం ప్రతినిధి): అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్ అని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. దళితుల ఆర్థికాభివృద్ధికి బీఆర్ఎస్ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశంలో ఎక్కడా లేదని చెప్పారు. ఏ పార్టీ వల్ల తమ బ్రతుకులు బాగుపడ్డాయో ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉ ందన్నారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడు తూ.. 2014లో బీఆర్ఎస్‌కు వేసిన ఓటు రూ.7500 కోట్ల విలువైన నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథ కాలు తీసుకొచ్చిందన్నారు. ఇప్పటివరకు సూర్యాపేటలో జరిగిన అభివృద్ధి కేవలం ఆరంభం మాత్రమే నని, ఇంకా చేయవలసింది చాలా ఉ ందని చెప్పారు. పార్టీలకు అతీతంగా రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కు అండగా ఉండి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన చేరికల్లోబచ్చలకూరి శేఖర్, ఇరుగు నవీన్, బచ్చలకూరి కరుణాకర్, బచ్చలకూరి అరవింద్, గుర్రాల రాంబాబుతోపాటు 25 దళిత కుటుంబాలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

## బీజేపీ ఆఫీస్‌లో బిజేవైఎం నేతలు ఘర్షణ

హైదరాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బీజేపీ ఆఫీస్‌లో బిజేవైఎం నేతలు ఘర్షణ పడ్డారు. బిజేవైఎం నేషనల్ ప్రెసిడెంట్ తేజస్వీ సూర్యకు వ్యతిరేకంగా బిజేవైఎం రాష్ట్ర కార్యకర్తల నినాదాలు చేశారు. ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్ సమక్షంలోనే యువమోర్చా నేతలు గొడవ పడ్డారు. రాడిసన్ హోటల్లో తేజస్వీ సూర్యకు వసతి ఏర్పాటుచేస్తే.. ఆయన ఎక్కడికి వెళ్లారని బిజేవైఎం కార్యకర్తలు ప్రశ్నించారు. సమాధానం చెప్పాలంటూ సూర్యను బిజేవైఎం కార్యకర్తలు నిలదీశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. తేజస్వీ సూర్యపై అసంతృప్తితో బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్ సమావేశానికి రాలేదు. తేజస్వీ హైదరాబాద్ వచ్చినప్పుడల్లా..ఇలానే వ్యవహరిస్తున్నారని బిజేవైఎం రాష్ట్ర కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. యువమోర్చా కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

## ఐదు రాష్ట్రాల్లో సీనియర్ అధికారులను బదిలీ చేసిన కేంద్ర ఎన్నికల కమిషన్

హైదరాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఐదు రాష్ట్రాల్లో సీనియర్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది. హైదరాబాద్ ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్‌గా విక్రమ్‌సింగ్ మాన్ నియమితులయ్యారు. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లో సీనియర్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ బదిలీ చేసింది. బదిలీ అయినవారిలో తొమ్మిది మంది జిల్లా కలెక్టర్లు, 25 మంది పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు ఎస్పీలు ఉన్నారు. ఇందులో తెలంగాణలో రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నిర్మల్ జిల్లాల కలెక్టర్లతోపాటు 13 మంది పోలీసు అధికారులు ఉన్నారు. వీరి స్థానంలో కొత్తవారిని నియమించాలని, రి స్థానాల్లో ఇతర అధికారుల నియామకం కోసం ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున అధికారుల పేర్లతో అవసరమైన జాబితాను గురువారం సాయంత్రంలోగా అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ నేపథ్యంలో బదిలీ అయినవారి స్థానంలో ఇన్‌చార్జిలను నియమిస్తూ డీజీపీ అంజనీ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. హైదరాబాద్ సీపీగా విక్రమ్‌సింగ్ మాన్, వరంగల్ సీపీగా డీ.మురళీధర్, నిజామాబాద్ సీపీగా ఎస్.జయరాంను నియమించారు. సూర్యాపేట ఎస్పీగా ఎం.నాగేశ్వర్‌రావు, సంగారెడ్డి ఎస్పీగా వీ.అశోక్, కామారెడ్డి ఎస్పీగా కే.నరసింహారెడ్డి, జగిత్యాల ఎస్పీగా ఆర్.ప్రభాకర్‌రావు, మహబూబ్‌నగర్ ఎస్పీగా అందెరాములు, నాగర్‌కర్నూల్ ఎస్పీగా సీహెచ్.రామేశ్వర్, గద్వాల ఎస్పీగా ఎన్ వి, మహబూబాబాద్ ఎస్పీగా జే.చెన్నయ్య, నారాయణ్‌పేట ఎస్పీగా కే.నత్యనారాయణ, భూపాలపల్లి ఎస్పీగా ఏ.రాములును నియమించారు.

### ఎవరెవరు బదిలీ అయ్యారంటే..

తెలంగాణలో 20 మంది అధికారుల బదిలీ తెలంగాణలో మొత్తం 20 మంది అధికారులను ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీచేసింది. బదిలీ అయిన వారిలో 13 మంది పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, నలుగురు కలెక్టర్లు, ముగ్గురు ఇతర శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు. వీరిలో రవాణాశాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, ఎక్సైజ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ, వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ శ్రీదేవి ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీశ్, మేడ్చల్ కలెక్టర్ అమోయ్‌కుమార్, యాదాద్రి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డితోపాటు హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్లు సీవీ ఆనంద్, రంగనాథ నత్యనారాయణ.. సంగారెడ్డి, కామారెడ్డి, జగిత్యాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, గద్వాల్, మహబూబాబాద్, భూపాలపల్లి, నారాయణపేట, సూర్యాపేట ఎస్పీలు రమణకుమార్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, కే నర్సింహ, మనోహర్, సృజన, చంద్రమోహన్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్‌ను బదిలీ చేసింది.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి కాసాని జ్ఞానేశ్వర్ పోటీ

హైదరాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్ ) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలబరిలో టీటీడీపీ పార్టీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంది. ఈమేరకు పార్టీ క్యాడర్‌ను టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సమాయత్తం చేస్తున్నారు. పార్టీకి బలమున్న నియోజకవర్గాల్లో పోటీ చేయాలని తెలంగాణ తెలుగుదేశం నిర్ణయం తీసుకుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి పోటీచేస్తానని కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించారు. 2009లో కూడా కుత్బుల్లాపూర్ నుంచే కాసాని పోటీ చేశారు. ఖైరతాబాద్ నుంచి అర్వింద్ కుమార్ గౌడ్ పోటీచేసే అవకాశం ఉంది. మునుగోడు బరిలో ఐలయ్య యాదవ్ బరిలో ఉండనున్నారు. మరికొన్ని సీట్లపై త్వరలోనే కీలక నిర్ణయాన్ని టీటీడీపీ తీసుకోనున్నది.

## ఎస్‌సీఆర్ ఆధ్వర్యంలో 620 ప్రత్యేక రైళ్లు..

**–ప్రత్యేక రైళ్ల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేస్తున్న రైల్వే శాఖ**

**– రెగ్యులర్ టికెట్ చార్జీలపై 30 నుంచి 50 శాతం అదనంగా వసూలు**

హైదరాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : ఎస్‌సీఆర్ జోన్ ఆధ్వర్యంలో రెగ్యులర్ రైలు సర్వీసుల సంఖ్య తగ్గిస్తూ.. ప్రత్యేక రైళ్లను నడుపుతున్నది. హైదరాబాద్, సికింద్రాబాద్, నాందేడ్, విజయవాడ, గుంటూరు, గుంతకల్ వంటి డివిజన్ల పరిధిలో ఇప్పటి వరకు దాదాపు 620 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు ఆ శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.కాగా దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ బాదుడు షురూ చేసింది. పేద, మధ్య తరగతుల ప్రయోజనాలు పక్కన పెట్టి ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నది. పండుగల సందర్భంగా నగర వాసులు తమ సొంతూళ్లకు వెళ్తుంటారు. ఇదే అదునుగా భావించిన దక్షిణ మధ్య రైల్వే రెగ్యులర్ విధానంలో కాకుండా ప్రత్యేక రైళ్లను అధిక సంఖ్యలో నడుపుతూ చార్జీలను అమాంతం పెంచేసింది. ప్రస్తుతం రెగ్యులర్ టికెట్ చార్జీలపై అదనంగా 30 నుంచి 50 శాతం వరకు వసూలు చేస్తున్నారు. దీంతో ప్రయాణికులకు రైల్వే చార్జీలు తలకు మించిన భారంగా మారుతున్నది. పైగా రిజర్వేషన్‌కు దాదాపు రెండు నెలలు ముందుగానే టికెట్ బుక్ చేసుకున్నా.. సీటు దొరుకుతుందన్న గ్యారంటీ లేదు. అంతా వెయిటింగ్ లిస్టు, ఆర్‌ఏసీతోనే సరిపోతుంది. ఒక వేళ టికెట్ బుక్ చేసుకుని, టికెట్ క్యాన్సిల్ చేసుకుంటే అందులో కూడా 25 నుంచి 50 వరకు చార్జీలు వసూలు చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

## నేటి నుంచి దసరా సెలవులు.. 26న బడులు పునఃప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటినిజం ప్రతినిధి) బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు శు క్రవారం నుంచి సెలవులు ప్రకటించారు. ఈ నెల 26వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఇవాళ ప్రతి పాఠశాల, కళాశాలలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలతో తరలివచ్చారు. బతుకమ్మ పాటలకు బొడ్డెమ్మలు ఆడారు అమ్మాయి. ఇక ప్రభుత్వ హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థులు తమ ఊర్లకు తరలివెళ్లారు. దీంతో ఆర్టీసీ బస్సులు విద్యార్థులతో కిక్కిరిసిపోయాయి.

ఇక ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు సమ్మెటివ్ అసెస్‌మెంట్(ఎస్ఏ-1) పరీక్షలు బుధవారంతో ముగిశాయి. ఆ పరీక్షల ఫలితాలు సెలవుల అనంతరం వెల్లడించనున్నారు. మరోవైపు ఫార్మెటివ్ అసెస్‌మెంట్-1,2 పరీక్షల మార్కులను గురువారలోపు చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇక జూనియర్ కాలేజీలకు ఈ నెల 19 నుంచి 25 వరకు సెలవులిచ్చింది ప్రభుత్వం.

## ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం : జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటినిజం ప్రతినిధి) అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి నోడల్ అధికారులను నియమించి వారికి బాధ్యతలు అప్పగించామని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్(ఉఊఓఅ అనీఎఎతిబబతినీనివతీ ఖీనీనిజీశ్రీట ఖీనీబవ )తెలిపారు. శానిటేషన్ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఆర్ ఉపేందర్ రెడ్డి పవర్ నోడల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్ ఈవీఎం, వీవీ ప్యాట్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి, రీజనల్ ఫైర్ ఆఫీసర్ ప్రసన్నకుమార్ ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్, జాయింట్ కమిషనర్ జయంత్‌రావు మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఈవీడీఎం డైరెక్టర్ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి ఎంసీసీ నోడల్ అధికారిగా నియమించారు.

పోలీస్ అడిషనల్ కమిషనర్ విక్రం సింగ్ మాన్ లా అండ్ ఆర్డర్, జిల్లా సెక్యూరిటీ ప్లాన్ నోడల్ అధికారిగా నియమించారు. ఖైరతాబద్ జోన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వి. శరత్‌చంద్ర ఎక్సెపెండిచర్ మానిటరీ నోడల్ అధికారిగా నియమించారు. జీహెచ్ఎంసీ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మహమ్మద్ ఆలీ మురుజా మీడియా, కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా నియమించారు. అడిషనల్ కమిషనర్ ఎస్టేట్ గీతా రాధి ఐటీ రిలేటెడ్ నోడల్ ఆఫీసర్‌గా నియమించారు.

డిప్యూటీ కలెక్టర్లు పద్మప్రియ, అర్చన, శ్రీకాంత్ రిపోర్ట్ అండ్ రిటైన్స్ నోడల్ ఆఫీసర్లుగా నియమించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ ఆర్ సత్యనారాయణ రెడ్డి బేసిక్ మినిమమ్ ఫెసిలిటీస్ నోడల్ అధికారిగా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ హెల్త్ కేర్ ఆఫ్ పోలింగ్ పార్టీ అండ్ ఎలక్టర్స్ నోడల్ ఆఫీసర్‌గా నియమించారు.

పర్సనల్ ఆఫీసర్ ఎస్‌డబ్ల్యూఎస్ విజయభాస్కర్ రెడ్డి బ్యాలెట్ పేపర్ నోడల్ అధికారిగా, జాయింట్ కమిషనర్ అలివేలు మంగతాయరు, ఎలక్ట్రోరోల్స్ నోడల్ ఆఫీసర్‌గా నియమించారు. స్పోర్ట్స్ డైరెక్టర్ భాషా ఫిర్యాదులు, పరిష్కారం విభాగానికి నోడల్ ఆఫీసర్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ఉత్తర్వులు జారీ చేశారు.




# సమర్థవంతమైన "జాతీయ విపత్తు నిర్వహణ వ్యవస్థ" ఉన్నదా..!

## (13 అక్టోబర్ "అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినం" సందర్భంగా)

ప్రకృతి వైపరీత్యాలు జరుగుతూనే ఉంటాయి. కనీసం శతాబ్దానికి ఒకసారి కరోనా లాంటి మహమ్మారులు చుట్టు ముడుతూనే ఉండవచ్చని వింటున్నాం. ప్రకృతి వైపరీత్యాలను ముందు ఊహించడం చాలా సందర్భాలలో వీలు కాదు. మానవ తప్పిదాలతో ప్రాణ ఆస్థినష్టాలు తరుచుగా చూస్తున్నాం. గతంలో విశాఖపట్నం సమీప వెంకటాపురం గ్రామంలో యల్‌జి పాలిమర్స్ పరిశ్రమ నుండి విడుదలైన స్టైరిన్ వాయు లీకేజీ కారణంగా 11 మంది మరణించగా, 1000కి పైగా ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలైనారు. ఈ మానవ నిర్లక్ష్యానికి 3 కిమీ పరిధిలోని ఐదు గ్రామాలు ప్రభావితం కాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోటి రూపాయల పరిహారంతో పాటు పునరావాసానికి 30 కోట్లు కేటాయించాల్సి వచ్చింది. ఇలాంటి సహజ/మానవ కారణ విపత్తులు జరిగినపుడు ఆస్థి ప్రాణనష్టాలను తగ్గించే ప్రయత్నాలు చేయడం, ఉపశమన చర్యలు తెలుసుకోవడం, క్షతగాత్రులను రక్షించి వైద్య సదుపాయాలు కల్పించడం, విపత్తు ప్రమాద నిర్వహణలో సుశిక్షితులైన బలగాలు సత్వరమే స్పందించడం మాత్రమే మన అధీనంలో ఉంటుంది.

### అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినం-2023 నినాదం:

2011లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన 302 విపత్తుల్లో 80,000 మరణాలు, 206 మిలియన్ల ప్రజలు ప్రభావితం అయినారు. ఈ విపత్తులు మిగిల్చిన నష్టం 2 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. సహజ (నాచురల్), మానవ కారణ (మ్యాన్ మేడ్) విపత్తులు జరిగినపుడు వెంటనే స్పందిస్తూ తీసుకోవలసిన చర్యలను, నష్ట నివారణ పద్ధతులు, విపత్తు నిర్వహణ గూర్చి కనీస పరిజ్ఞానాన్ని అందించానే లక్ష్యంతో ప్రతి ఏటా ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో ప్రపంచ దేశాల్లో 13 అక్టోబర్‌న "అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినం" పాటించడం జరుగుతోంది. 1989 ఐరాస పిలుపు మేరకు విపత్తుల తీవ్రతను తగ్గించడం (మిటిగేషన్), నివారణించడం (ప్రివెన్షన్), స్పందించడం (రెస్పాన్స్), ధైర్యాన్ని నూరి పోయడం (రిఅష్యురెన్స్), తిరిగి యథాస్థితికి తీసుకురావడం (రికవరీ), ఎదుర్కొనే సంసిద్ధత కలిగి ఉండడం (ప్రిపరేషన్) లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని విపత్తు ప్రమాద నియంత్రణ మార్గాలను శోధించే వేదికగా అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినాన్ని తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ విపత్తు తగ్గింపు దినం-2023 నినాదంగా"నిలకడగల భవిష్యత్తుకు అసమానతలపై పోరు (ఫైటింగ్ ఇనీక్వాలిటీ ఫర్ రిస్లియంట్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని తీసుకొన్నారు.

### విపత్తులు విధ్వంసకరం:

ప్రకృతి వైపరీత్యాల్లో భూకంపాలు, వరదలు, తుఫానులు, సునామీలు, సూక్ష్మ మహమ్మారి కల్లోలాలు, జునోటిక్ వ్యాధులు, వడగాలులు, మంచు తుఫానులు, ఇసుక తుఫానులు, అగ్నిపర్వత విస్ఫోటనాలు, అసాధారణ సముద్ర అలలు, నేల కోతలు, కరువులు, మంటలు, రేడియోధార్మిక వాయువుల వ్యాప్తి, హిమపాతాలు, కొండచరియలు విరిగి పడడం లాంటివి వస్తాయి. మానవ కారణ విపత్తుల్లో భోపాల్ వాయు దుర్ఘటన లాంటివి, సముద్రజలాల్లో పెట్రోలియం లీకేజ్, చెర్నోబిల్ అణు విస్ఫోటనం, భూతాపంతో మంచుకొండలు కరగటం లాంటివి వస్తాయి. వైపరీత్యాల తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు ప్రాణ నష్టం వేలల్లో, గాయపడిన వారు లక్షల్లో, ఆస్థి నష్టం కోట్లల్లో ఉంటుంది.

### విపత్తు నిర్వహణ:

విపత్తు నిర్వహణలో ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధానమైంది. క్షతగాత్రులకు సత్వర వైద్య సదుపాయాల కల్పన, నిరాశ్రయులకు తాత్కాలిక శిబిరాల ఏర్పాటు, జంతువుల పరిరక్షణ, ఆస్థులను కాపాడుతూ నష్టాన్ని తగ్గించడం, అత్యవసర సరుకుల రవాణ వ్యవస్థలను నెలకొల్పడం లాంటి చర్యలను తీసుకోవాలి. శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో విపత్తులను ముందుగానే పసిగట్టగలిగితే నష్టాలను తగ్గించే అవకాశం చాలా ఉంటుంది. విపత్తు ప్రమాద నిర్వహణలో ఉద్యోగులకు, పట్టభద్రులకు కనీస శిక్షణ ఇవ్వడం తప్పకుండా చేయాలి. దీని కోసం దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు విపత్తు నిర్వహణ శిక్షణ సంస్థలను నెలకొల్పాలి. విపత్తు ప్రమాద నిర్వహణలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా, స్థానిక యంత్రాంగాలు, రాజకీయ పట్టుదల, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం, శాస్త్రసాంకేతిక సంస్థలు ఎల్లవేళల సిద్ధంగా ఉండాలి. విశ్వ మహమ్మారులైన సూక్ష్మజీవుల విజృంభన, వాతావరణ ప్రతికూలతలు, ప్రకృతి వైపరీత్యాలు, మానవ కారణ ప్రమాదాలు జరిగినపుడు సత్వర పౌర స్పందనతో అపార ప్రాణ ఆస్థి నష్టాన్ని తగ్గించవచ్చు. అగ్ని ప్రమాదాలు, తుఫాన్లు, సునామీల, భూకంపాలు లాంటి విపత్తులు జరిగినపుడు మానవ, జంతు ప్రాణనష్టం, ఆస్థి ధ్వంసం, ప్రకృతి వినాశనం పెద్ద ఎత్తున స్వల్ప వ్యవధిలోనే జరిగిపోతుంది.

### జాతీయ విపత్తు నియంత్రణ ప్రణాళిక:

విపత్తు ప్రమాద నివారణకు తీసుకోవలసిన చర్యల్లో విపత్తును తగ్గించే అవగాహన, ముందస్తు హెచ్చరికలు, విపత్తును ఎదుర్కొనే తయారీ ప్రణాళికలు, రికవరీ మరియు జీవనోపాధికి చేయూత లాంటి చర్యలతో విపత్తు ప్రమాదాలను తగ్గించవచ్చు. ఇండియాకు ఒక ప్రత్యేకమైన 'జాతీయ విపత్తు నియంత్రణ ప్రణాళిక' ఉండాలని, దానిని 2016లో రూపొందించిన ఘనత ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికే దక్కింది. దీనిలో భాగంగా ప్రత్యేకమైన 'జాతీయ విపత్తు స్పందన దళం (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్)' సహాయం తీసుకోవడం జరిగుతోంది. విపత్తు ప్రమాద అవగాహన, విపత్తు ప్రమాద నిర్వహణ, పర్యవేక్షణ యంత్రాంగం, విపత్తు నష్టాన్ని తగ్గించడానికి పెట్టుబడులు, విపత్తును ఏదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటూ ముందస్తు హెచ్చరికలు చేయడం అనే నాలుగు సూత్రాల మీద భారత విపత్తు నిర్వహణ ప్రణాళికను అభివృద్ధి చేశారు.

ప్రకృతి వైపరీత్యాలు జరగకూడదని, జరిగినా ముందస్తు హెచ్చరికలతో తక్షణమే జరగబోయే అపార నష్టాన్ని తగ్గించగల విపత్తు నిర్వహణ యంత్రాంగంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యులు కావడానికి సంసిద్ధంగా ఉందాం. సహజ విపత్తుల పట్ల జాగ్రత్త ఉంటూనే మానవ తప్పిదాలతో జరుగనున్న విపత్తులను గమనించి తప్పిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# స్కూల్ పిల్లలకు పోషకాహారం క్రింద బిస్కెట్లు, వేరుశెనగ చిక్కులు పంపిణీ

రంగ రెడ్డి అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్‌పర్సన్ కాకుమాను జ్యోతి ఆధ్వర్యం లో ఒకలాండ్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా సుమారు 150 మంది పిల్లలకు పోషకాహారం క్రింద బిస్కెట్లు, వేరుశెనగ చిక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కాకుమాను జ్యోతి మాట్లాడుతూ ప్రతి పిల్లవాడికి ప్రతి రోజు విధిగా పోషకాహారం అందించినట్లయితే వారి ఎదుగు దలకు దోహదపడుతుందన్నారు.

ఈ కార్యక్ర క్రం లో పాల్గొన్న వారందరికీ కాకు మాను జ్యోతి, రమణయ్య, సర్వనాద్ రెడ్డి, నర్సింహాచారి, అన్నపూర్ణ ధన్యవాదాలు తెలిపారు.

# వ్యవసాయం అనుబంధ రంగాలతో పాటు పౌర సరఫరాల శాఖలపై జగన్ సమీక్ష

అమరావతి అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వ్యవసాయం అనుబంధ రంగాలతో పాటు పౌర సరఫరాల శాఖలపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమీక్షించారు. రాష్ట్రంలో పంటల సాగు, తాజా పరిస్థితులను సీఎంకు అధికారులు వివరించారు. జూన్ నుంచి సెప్టెంబరు వరకూ దాదాపుగా సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. అయినా జూన్, ఆగస్టు నెలల్లో వర్షాలు లేకపోవడంతో పంటల సాగుపై ప్రభావం, దీనివల్ల 73 శాతం మేర సాగు, దాదాపు 10 లక్షల ఎకరాల్లో ముందస్తు రబీ పంటలు వేసే అవకాశం ఉందని సీఎం అధికారులు చెప్పారు. శెనగ సహా ఇతర విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నామని, రబీలో సాగుచేసే శెనగ విత్తనాలపై సబ్సిడీని 25 శాతం నుంచి 40శాతంకు పెంచామని అధికారులు వెల్లడించా రు. ప్రస్తుతం విత్తనాల పంపిణీ చురుగ్గా సాగుతోందని, సుమారు 1 లక్ష క్వింటాళ్ల శెనగ విత్తనాలు సిద్ధంచేశామని, ఇందులో ఇప్పటికే 45 వేల క్వింటాళ్ల పంపిణీ చేశామని సీ ఎం జగన్‌కు అధికారులు వివరించారు.

# హృదయ శ్వాస పునరుద్ధరణ పై అవగాహన - సాయి చౌదరి

వికారాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : నేడు వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమంను పెద్దమోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి మాట్లాడుతూ కమ్యూనిటీ హ్యాండ్స్‌ఆన్ కార్డియోపల్మనరీ రిసక్టేషన్ (సి. పి. ఆర్) పై మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏటా లక్షమందిలో 4,280 మంది సడెన్ కార్డియాక్ అరెస్టుతో మరణిస్తున్నారని, వీటి శాతాన్ని తగ్గించేందుకు సిపిఆర్ అవగాహన కార్యక్రమాలను గత మూడు సంవత్సరములుగా జిల్లా రెడ్ క్రాన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సాయి చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హఠాత్తుగా కుప్పకూలటం, అపస్మారక స్థితికి వెళ్లడం, శ్వాస అందకపోవడం, నాడీ కొట్టుకోకపోవడం, ఛాతిలో నొప్పి తదితర లక్షణాలు గుండెపోటుకు దారితీస్తాయని, సడన్ కార్డియాక్ అరెస్టుకు గురైతే రెండు చేతులతో సిపిఆర్ ప్రక్రియ చేపట్టి బతికించవచ్చన్నారు. బలముగా, వేగముగా చాతి మధ్యలో నిమిషానికి 100 నుంచి 120 సార్లు ఐదు సెంటీమీటర్ల లోతులో మర్దన చేయడాని సిపిఆర్ అంటారన్నారు. ఆకస్మికంగా వచ్చే కార్డియాక్ అరెస్టుతో రాష్ట్రంలో ఏడాదికి 24 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, కార్డియాక్ అనేది సమయము, సందర్భము, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఎవరికైనా సడన్ కార్డియాక్ అరెస్టు వచ్చే ప్రమాదం ఉందని సాయి చౌదరి హెచ్చరించారు. అయితే సకాలంలో సిపిఆర్ చేయటం వల్ల వీరి ప్రాణాలు కాపాడటం సాధ్యమవుతుంది సూచించారు. సడన్ కార్డియాక్ అరెస్టు, హార్ట్ స్ట్రోక్లు పెరుగుతున్నాయని కండ్ల ముందే ప్రాణాలు కోల్పోతున్నారని సాయి చౌదరి గుర్తు చేశారు. అయితే సిపిఆర్ చేయటం వల్ల చనిపోయే వారి సంఖ్యను తగ్గించే అవకాశం ఉందని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి వివరించారు. ప్రస్తుతం కార్డియాక్ అరెస్టు అయిన ప్రతి పదిమందిలో ఒకరు మాత్రమే బ్రతుకుతున్నారని, సిపిఆర్ సకాలంలో చేస్తే కనీసం ఐదుగురిని బ్రతికించుకునే అవకాశం ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్నాయని సాయి చౌదరి ఉదహరించారు. అనుకోని ప్రమాదాలు, దుర్ఘటన జరిగినప్పుడు మనిషి సైకలాజికల్ షాక్ కి గురవుతాడని, ఈ సమయంలో హృదయస్పందనలో తేడా వస్తుందని, గుండెలయతప్పి ఆగిపోతుందని, అలాంటి సమయంలో మనిషి స్పందించడని, శ్వాస ఆగిపోతుందని, ఆ సమయంలో గుండె కొట్టుకునేలా ఛాతి మీద పదే పదే ఒత్తిడి చేయడం, నోటి ద్వారా కృత్రిమ శానన అందించడం వల్ల గుండె, ఊపిరితిత్తులు తిరిగి పెంచేస్తాయని దీన్నే సిపిఆర్ అంటారని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు. దీన్ని తెలుగులో హృదయ శ్వాస పునరుద్ధరణ అని అంటారని సాయి చౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమమునకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్‌లో పోలింగ్ తేదీని నవంబర్ 23కు బదులుగా 25వ తేదీకి మార్పు

న్యూఢిల్లీ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్‌లో పోలింగ్ తేదీని నవంబర్ 23కు బదులుగా 25వ తేదీకి మార్చారు. పలు పార్టీలు, ప్రజా సంఘాల విజ్ఞప్తితో ఈసీ పోలింగ్ తేదీ మార్చింది.

నవంబర్ 23న భారీగా శుభకార్యాలు ఉన్నందున పోలింగ్ తేదీ మార్చాలని ఈసీకి విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. రాజస్థాన్ అసెంబ్లీకి వచ్చే ఏడాది జనవరి 14తో గడువు ముగియనుంది.

ప్రస్తుతం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 200 స్థానాలకు గానూ 100 స్థానాల్లో గెలుపొందింది. బీజేపీ 73 స్థానాల్లో విజయం సాధించింది. బహుజన్ సమాజ్ పార్టీతో పాటు ఇతర పార్టీల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ సీనియర్ లీడర్ అశోక్ గెహ్లోట్ సీఎంగా ప్రమాణం చేశారు.

# 62 రోజుల్లో రూ.65,18,785 ఆదాయం

చేర్యాల, అక్టోబర్ 12 : కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయ హుండీలను మహా మండపంలో ఆలయ ఈవో ఏ.బాలజీ ఆధ్వర్యంలో దేవాదాయశాఖ సిద్దిపేట డివిజన్ ఇన్‌స్పెక్టర్ రంగరావు పర్యవేక్షణలో గురువారం లెక్కింపులు జరిగాయి. ఆలయంలోని 23 హుండీలకు ఆలయ అర్చకులు, ఉద్యోగులు, తాత్కలిక సిబ్బంది, రాజన్నసిరిసిల్ల జిల్లాకు చెందిన శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులతో లెక్కింపులు జరిపారు.

అగస్టు 10వ తేదీ అనంతరం 62 రోజుల లెక్కింపులో రూ.65, 18,785 నగదు, 25 గ్రాముల మిశ్రమ బంగారం, 4,500 గ్రాముల మిశ్రమ వెండి సమకూరింది. దీంతో పాటు 11విదేశీ కరెన్సీ నోట్లు, 1000 కిలోల మొక్కుబడి బియ్యం వచ్చింది. ఈ సందర్భంగా ఈవో విలేకరులతో మాట్లాడుతూ.. 62 రోజుల్లో రూ.65,18,785 ఆదాయం వచ్చిందన్నారు.

ఆలయంలోని 23 హుండీల ద్వారా లభించిన నగదును స్థానిక ఏపీజీవీబీలో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వైరాగ్యం అంజయ్య, పర్యవేక్షకుడు నీల శేఖర్, ఆలయ స్థానాచార్యుడు పడిగన్నగారి మల్లేశం, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఒక సంవత్సరంలోపు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:ప్రారంభమైన ఒక సంవత్సరంలోపు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ంఃఊం)-ఆధారిత స్కాన్ , షేర్ సేవలను ఉపయోగించి 1 కోటి ఓపిడి టోకెన్లు జారీ చేసి జాతీయ ఆరోగ్య సంస్థ ప్రధాన మైలురాయిని అధిగమించింది. కాగిత రహిత ఆరోగ్య సేవలు అందించడానికి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ంఃఆఓ) కింద జాతీయ ఆరోగ్య సంస్థ 2022 అక్టోబర్ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఔట్-పేషెంట్ డిపార్ట్‌మెంట్ ( ఓపిడి ) రిజిస్ట్రేషన్ కౌంటర్‌లో ఉంచిన ఖీఖీ కోడ్‌ను స్కాన్ చేసి తక్షణ రిజిస్ట్రేషన్ కోసం వారి వివరాలను ంఃఊం ప్రొఫైల్‌ను పొందుపరచుకోవడానికి వీలుగా సౌకర్యం ప్రారంభమయింది. ఈ సేవ ప్రస్తుతం భారతదేశంలోని 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 419 జిల్లాల్లో 2,600 పైగా ఆరోగ్య కేంద్రాల్లో అమలు జరుగుతోంది.

రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద రద్దీ తగ్గించడానికి, రోగులకు మెరుగైన సేవా సౌకర్యాన్ని అందించడానికి స్కాన్,షేర్ సౌకర్యాన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు తమ ప్రజారోగ్య సౌకర్యాలలో వేగంగా అమలు చేస్తున్నాయి. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పబ్లిక్ డాష్‌బోర్డ్ (ష్టబిబిజూబ://టజీబష్టవనీజీతీట.జీఎటఎ.ణనీల.తిని/జీఎటఎ/) లో పొందుపరిచిన గణాంకాల ప్రకారం ఢిల్లీ, భోపాల్ , రాయ్‌పూర్ నగరాల్లోని ఎయిమ్స్ లో ప్రజలు ఎక్కువగా ఉపయోగిస్తున్నారని తెలుపుతున్నాయి. మొదటి పదహేను స్థానాల్లో ఉన్న ఆసుపత్రుల్లో తొమ్మిది ఆస్పత్రులు ఉత్తరప్రదేశ్‌కు చెందినవే.ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ంఃఊం-ఆధారిత స్కాన్, షేర్ సేవను ఉపయోగించి ఓపిడి టోకెన్లు జారీ చేసి ఆరోగ్య సేవలు ఎక్కువగా అందిస్తున్న జాబితాలో కర్ణాటక, జమ్మూ కాశ్మీర్ , ఢిల్లీ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు తర్వాత స్థానంలో ఉన్నాయి. ఎయిమ్స్ న్యూఢిల్లీ, ఎస్ఆర్ఎన్ హాస్పిటల్, ప్రయాగ్‌రాజ్, ఎయిమ్స్ , రాయ్‌పూర్‌తో స్కాన్ , షేర్ సర్వీస్‌లో అత్యుత్తమ పనితీరును కనబరిచి ఆరోగ్య సేవలు అందిస్తున్నాయి.

పెరుగుతున్న డిజిటల్ సేవల సంఖ్య పట్ల జాతీయ ఆరోగ్య సంస్థ సీఈఓ హర్షం వ్యక్తం చేశారు. ఆరోగ్య సంరక్షణ సేవలు సులువుగా, సమర్థంగా అందించడం లక్ష్యంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ంఃఆఓ ప్రారంభమైంది. ఓపిడి కౌంటర్లలో ఏర్పాటు చేసిన స్కాన్, షేర్ సౌకర్యాన్ని సులువుగా ఉపయోగించవచ్చు.దీనివల్ల రోజుకు దాదాపు 1 లక్ష మంది రోగులు క్యూలో వేచి ఉండకుండా సులువుగా ఆరోగ్య సేవలు పొందుతున్నారు. రోజులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకరావడానికి ఈ సేవను ఫార్మసీ కౌంటర్ ,లేబొరేటరీ లో కూడా అమలు చేయడానికి చర్యలు జరుగుతున్నాయి. పెద్ద వయస్సులో ఉన్న రోగులు, గర్భిణీ స్త్రీలు ,ఇతరులకు సౌలభ్యం, సౌకర్యం కలిగించడానికి అవసరమైన చర్యలు అమలు చేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. దీనివల్ల ంఃఊం-ఆధారిత రిజిస్ట్రేషన్ గల రోగులు తమ ప్రిస్క్రిప్షన్‌లు, ఫార్మసీ స్లిప్‌లు, డయాగ్నస్టిక్ రిపోర్ట్‌లు డిజిటల్ విధానంలో లభిస్తాయి" అని జాతీయ ఆరోగ్య సంస్థ సీఈఓ వివరించారు.

స్కాన్, షేర్ సేవలు మరింత ఎక్కువగా జరిగేలా చూసేందుకు సౌకర్యాలు కలిగి ఉన్న ఆసుపత్రులు, డిజిటల్ సొల్యూషన్ సంస్థలను జాతీయ ఆరోగ్య సంస్థ ప్రోత్సహిస్తోంది. డిజిటల్ హెల్త్ ఇన్సెంటివ్ స్కీమ్ (DHIS) కింద స్కాన్, షేర్ లావాదేవీలకు ప్రోత్సాహకాలను కూడా అందిస్తుంది. డిజిటల్ హెల్త్ ఇన్సెంటివ్ స్కీమ్ కి సంబంధించిన మరిన్ని వివరాలు : : https://abdm.gov.in/DHIS లో అందుబాటులో ఉన్నాయి

# ఐసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ షెడ్యూల్..

హైదరాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి సంబంధించి ప్రవేశాలకు ప్రత్యేక విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఐసెట్ ప్రకటించింది. ఈ సందర్భంగా షెడ్యూల్ విడుదల చేసింది. ఐసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ అక్టోబర్ 15 నుంచి ప్రారంభం కానుంది.

అక్టోబర్ 15న ప్రాథమిక సమాచారం ఆన్‌లైన్ ఫ్లెలింగ్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ ఉంటుంది. అక్టోబర్ 16న ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. అక్టోబర్ 16 నుంచి 17 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ తర్వాత వెబ్ ఆప్షన్ ఎంపిక. అక్టోబర్ 17 ఆప్షన్‌లు ఫ్రీజింగ్. అక్టోబర్ 20న సీట్లు తాత్కాలిక కేటాయింపు. అక్టోబర్ 20 నుంచి 29 వరకు వెబ్‌సైట్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించి, కాలేజీల్లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. అక్టోబర్ 30 నుంచి 31 వరకు అభ్యర్థులకు కేటాయించిన కళాశాలలో రిపోర్టింగ్ చేయాలి. ఎంబీఏ, ఎంసీఏ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ సీట్ల కోసం అక్టోబర్ 30న స్పాట్ అడ్మిషన్ల ర్గదర్శకాలు ష్టబిబిజూబ://బిబతిఇ.వబి.నితిఇ.తిని వెబ్‌సైట్‌లో విడుదల కానున్నాయి.



# గనుల మంత్రిత్వ శాఖలో ప్రత్యేక ప్రచారం 3.0 విజయవంతంగా అమలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ, దాని క్షేత్ర స్థాయి కార్యాలయాలు ఉ సీపీఎస్ఈలు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయడం, నియమాలు/విధానాల సరళీకరణ, రికార్డుల నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, కార్యాలయాల పరిసరాలను మెరుగుపరచడం వంటి పనుల కోసం, ప్రత్యేక ప్రచారం 3.0 కింద లక్ష్యాలు నిర్దేశించుకున్నాయి.

ప్రత్యేక ప్రచారం 3.0 ఈ నెల 2న ప్రారంభమైంది. 'అటామిక్ మినరల్ కన్సెషన్ రూల్స్, 2016'లో సవరణ ద్వారా 27 నియమాలను నేరరహితం చేయడం ద్వారా నియమాలు/విధానాలను గనుల మంత్రిత్వ శాఖ సరళీకరించింది. తద్వారా, నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంది.

ప్రత్యేక ప్రచారం 3.0 మొదటి వారంలో, పెండింగ్‌లో ఉన్న 95.4 5% ప్రజా ఫిర్యాదులను మంత్రిత్వ శాఖ పరిష్కరించింది. భౌతిక దస్త్రాలను తొలగించే లక్ష్యంలో 43% సాధించడంతో పాటు రికార్డుల నిర్వహణ కోసం కేటాయించిన పనిలో 52% పూర్తి చేసింది. దీనివల్ల దాదాపు 9,212 చదరపు అడుగుల కార్యాలయ ప్రాంతం ఖాళీ అయింది.ఇప్పటివరకు, 344 పరిశుభ్రత కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా 103 కార్యక్రమాలను నిర్వహించారు. 100% సాధనకు మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉంది.

# ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

న్యూ డిల్లీ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇజ్రాయెల్ ? హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతున్నది. అయితే, హమాస్‌కు ఇరాన్ సహకారం అందిస్తుందనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్‌కు అమెరికా సైనిక సహాయం, అమెరికా యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలను మోహరిస్తున్నది. ఈ క్రమంలో ఇరాన్‌ను జాగ్రత్తగా ఉండాలని బైడెన్ హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూతో బుధవారం మాట్లాడినట్లు తెలిపారు. యుద్ధ నిబంధనల ప్రకారం ఏవైనా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.నెతన్యాహు 40 ఏళ్లుగా తనకు తెలుసునన్నారు. ఇజ్రాయెల్ కోపం, నిరాశ సమయంలోనూ యుద్ధ నిబంధనల ప్రకారం అడుగులు వేస్తుందన్నారు. హోలోకాస్ట్ తర్వాత యూదులకు ఇది అత్యంత ఘోరమైన ఘటన అని, ఇజ్రాయెల్ శక్తి మేరకు ప్రతిదీ చేస్తుందన్నారు. హమాస్ దాడులను అత్యంత క్రూరమైన చర్యగా అభివర్ణించారు. మరో వైపు అమెరికా పౌరులకు యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది.

# భారతదేశం మరియు సౌదీ అరేబియా నూతన మరియు పునరుత్పాదక విద్యుత్ లో పెట్టుబడులను ప్రోత్సహించాలి

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:భారతదేశం మరియు సౌదీ అరేబియా పరస్పరం నూతన మరియు పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి అంగీకరించాయి. నిన్న తన పర్యటన 2వ రోజు కేంద్ర విద్యుత్ ఉ ఎన్ ఆర్ ఈ మంత్రి శ్రీ. ఆర్.కె. సింగ్ సౌదీ పెట్టుబడుల మంత్రి హెచ్ఈ ఖలీద్ అల్-ఫాలిహ్తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. తరువాత శ్రీ సింగ్ సౌదీ వ్యాపార ప్రముఖులు మరియు పెట్టుబడిదారుల సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. సౌర శక్తి, పవన శక్తి, హరిత హైడ్రోజన్ మొదలైన కొత్త మరియు పునరుత్పాదక ఇంధన రంగాలలో భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానించారు. ఏ సీ డబ్ల్యూ ఏ పవర్‌తో సహా సౌదీ అరేబియాలోని అన్ని ప్రధాన వ్యాపార సంస్థలు, అల్ఫానార్, ఏ డబ్ల్యూ జే ఎనర్జీ, అల్మజ్దూయీ, అబ్దుల్కరీమ్, అల్జోమైః ఎనర్జీ అండ్ వాటర్ కంపెనీ, కానూ ఇండస్ట్రియల్ ఉ ఎనర్జీ, ఎల్ ఉ టీ,నెస్మా రెన్యూవబుల్ ఎనర్జీ, పెట్రోమిన్, నెక్స్ట్‌జెన్ ఇన్‌ఫ్రా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సౌదీ అరేబియా వ్యాపార సంస్థలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టగల విద్యుత్ శక్తి రంగ ప్రాంతాలపై ఇన్వెస్ట్ ఇండియా సంక్షిప్త ప్రదర్శనను అందించింది. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్ట్‌లు, విద్యుత్ నిల్వ, విద్యుత్ పంపణీ మరియు హరిత హైడ్రోజన్ వంటి రంగాలలో భారతదేశంలో పెట్టుబడి అవకాశాలు ఈ సమావేశ సందర్భంగా ప్రాధాన్యత ఇవ్వబడ్డాయి.

రియాద్‌లోని సుదైర్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను కూడా ప్రతినిధి బృందంతో కలిసి శ్రీ ఆర్.కె.సింగ్ సందర్శించారు. ఈ ప్లాంట్ దేశం లో అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంట్ అలాగే ఈ పనిని భారతీయ కంపెనీ నిర్వహిస్తుంది. సౌదీ-ఇండియా బిజినెస్ కౌన్సిల్ గౌరవ మంత్రి గౌరవార్థం విందును కూడా ఏర్పాటు చేసింది.

అక్టోబర్ 08న మొదటి రోజు పర్యటనలో, రియాద్‌లో జరుగుతున్న మధ్య ప్రాచ్య మరియు ఉత్తర ఆఫ్రికా (మెనా) వాతావరణ వారం 2023 యొక్క ఉన్నత స్థాయి భారత ప్రతినిధి బృందానికి కేంద్ర విద్యుత్ ఉ ఎన్ ఆర్ ఈ మంత్రి నాయకత్వం వహించారు. మెనా వాతావరణ వారంలో భాగంగా, ''మెనా ప్రాంతంలో ఇంధన పరివర్తనను అభివృద్ధి చేయడం: న్యాయమైన మరియు సమానమైన శక్తి పరివర్తనల కోసం సమ్మిళిత మరియు వలయ ఆర్థిక నమూనాను మెరుగుపరచడం" అనే అంశంపై జరిగిన ఉన్నత స్థాయి మంత్రుల ప్యానెల్‌లో శ్రీ. ఆర్.కె.సింగ్ పాల్గొన్నారు. తదనంతరం, ఆయన "జీ ఎస్ టీ ప్రాంతీయ సంభాషణ: రియాద్ బౌలేవార్డ్ ఆశయం మరియు నగరాన్ని కలుపుకొనిపోయే సమ్మిళిత పరివర్తన కోసం చోదక శక్తులు మరియు సాంకేతికతలను హైలైట్ చేయడం" అనే అంశంపై కూడా ప్రసంగించారు. ఈ ప్రసంగాల సందర్భంగా, కేంద్ర మంత్రి మా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో వాతావరణ మార్పు, సరసమైన మరియు నమ్మదగిన శక్తి నుండి అనేక ముఖ్యమైన సమస్యలను స్పృశించారు మరియు యూ ఏ ఈ లో రాబోయే కాప్ 28 వెలుగులో అనేక సమస్యలను లేవనెత్తారు.

రియాద్‌లో 08 అక్టోబర్ 2023న మెనా వాతావరణ వారోత్సవాల సందర్భంగా భారతదేశం మరియు సౌదీ అరేబియా మధ్య విద్యుత్ అనుసంధానం, హరిత / స్వచ్ఛ హైడ్రోజన్ మరియు సప్లై చెయిన్‌ల రంగాలలో ఒక అవగాహన ఒప్పందం పై కేంద్ర విద్యుత్ మరియు నూతన ఉ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్.కె. సింగ్ మరియు సౌదీ అరేబియా ప్రభుత్వ ఇంధన మంత్రి మిస్టర్ అబ్దుల్ అజీజ్ బిన్ సల్మాన్ అల్-సౌద్లు సంతకాలు చేశారు. ఈ ఎమ్ఒయు రెండు దేశాల మధ్య విద్యుత్ అనుసంధానం ఫీల్డ్; పీక్ సమయాల్లో మరియు అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ మార్పిడి; ప్రాజెక్టుల సహ-అభివృద్ధి; హరిత / స్వచ్ఛ హైడ్రోజన్ మరియు పునరుత్పాదక శక్తి యొక్క సహ-ఉత్పత్తి; మరియు హరిత / స్వచ్ఛ హైడ్రోజన్ మరియు పునరుత్పాదక ఇంధన రంగంలో ఉపయోగించే పదార్థాల సురక్షితమైన, నమ్మదగిన మరియు నిలకడైన సరఫరా గొలుసులను కూడా ఏర్పాటు చేయడం లో సహకారం కోసం ఒక సాధారణ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

తదనంతరం, సౌదీ ఇంధన శాఖ మంత్రి హెచ్ఆర్‌హెచ్ ప్రిన్స్ అబ్దుల్ అజీజ్ బిన్ సల్మాన్‌తో కేంద్ర విద్యుత్ మరియు నూతన ఉ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిపారు. పైన పేర్కొన్న ఇంధన రంగ సహకార రంగాలలో పూర్తి సరఫరా మరియు విలువ గొలుసులను స్థాపించడానికి రెండు దేశాల మధ్య బీ2బీ బిజినెస్ సమ్మిట్‌లు మరియు సాధారణ బీ2బీ పరస్పర చర్యలను నిర్వహించాలని ఇద్దరు ఇంధన మంత్రులు నిర్ణయించారు. రియాద్‌లో మెనా వాతావరణ వారోత్సవాల సందర్భంగా యూ ఎన్ ఎఫ్ సీ సీ సీ కార్యనిర్వాహక కార్యదర్శి సైమన్ స్టీల్స్‌తో కూడా గౌరవ మంత్రి సమావేశమయ్యారు. ప్రత్యేకంగా యూ ఏ ఈ లో రాబోయే కాప్28 నేపథ్యంలో పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై వారు చర్చించారు.

వివిధ స్థాయిలలో నిరంతర చర్చల కారణంగా ఇటీవలి సంవత్సరాలలో ఇండో-సౌదీ భాగస్వామ్యం గణనీయంగా బలపడింది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసింది మరియు నూతన మరియు పునరుత్పాదక ఇంధన రంగాలలో ఉమ్మడి సహకారాలు మరియు పెట్టుబడులకు ద్వారాలు తెరిచింది.

# భారతదేశ ఇంధన డిమాండ్ భవిష్యత్ ఆర్థిక వృద్ధికి ఇంధనాన్ని అందించడం కొనసాగిస్తుంది పెట్రోలియం మంత్రి హర్దీప్ ఎస్ పూరి

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:గ్రీన్ అండ్ క్లీన్ ఎనర్జీ రంగంలో భారతదేశం సాధించిన వేగవంతమైన పురోగతి గురించి పెట్రోలియం మరియు సహజ వాయువు మరియు గృహనిర్మాణ ఉ పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ..నవంబర్ 2022 నాటికి 10 శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ చేయాలన్న లక్ష్యాన్ని ఐదు నెలల ముందుగానే చేరుకున్నట్లు చెప్పారు. తద్వారా 2030 నాటి 20 శాతం జీవ ఇంధనం కలపాలన్న లక్ష్యం 2025 మారిందని వివరించారు.

26వ ఎనర్జీ టెక్నాలజీ మీట్‌ను ప్రారంభించిన సందర్భంగా పెట్రోలియం ఉ సహజవాయువు మంత్రి శ్రీ పూరి సభను ఉద్దేశించి ప్రసంగించారు.

ఇంధన రంగంలోని 3 సవాళ్లు అంటే లభ్యత, స్థోమత మరియు సుస్థిరతపై మాట్లాడుతూ ప్రారంభంలో తాము స్థిరత్వంపై సవాలును వేగవంతం చేయడానికి అనుమతించలేదని అన్నారు. అయితే నెమ్మదిగా మరియు ఖచ్చితంగా ఈ పరిమితిని విధించుకున్నందున ఈ 20 శాతం పరిమితిని తొలగిస్తున్నామని మంత్రి చెప్పారు. ఎందుకంటే ఇంజిన్లలో 20 శాతం వరకు కలపడం వల్ల పెద్దమొత్తంలో అవసరం లేదని ఆటోమొబైల్ కంపెనీలు చెప్పాయి. అయితే ఇప్పుడు మన దగ్గర 20 శాతం మిశ్రమ ఇంధనం ఉందని, ఇథనాల్, బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు తదితర ప్రక్రియలు పటిష్టంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఆటోమొబైల్ తయారీదారులు కూడా సాంకేతిక పురోగతి పరంగా ముందుకు సాగుతున్నారు. ఇండియా ఆయిల్ ఇటీవల ప్రారంభించిన గ్రీన్ హైడ్రోజన్ బస్సుకు ఉదాహరణగా ఇస్తూ ఇప్పుడు మనం కొత్త టెక్నాలజీ మైండ్‌సెట్‌లోకి వెళ్తున్నామని మనకు ఎలక్ట్రిక్ కార్లు మరియు ఇతర ఫ్లెక్సీ-ఇంధన వాహనాలు ఉన్నాయని అన్నారు.

దేశంలో పెరుగుతున్న ఇంధన డిమాండ్ గురించి మంత్రి మాట్లాడుతూ భవిష్యత్ ఆర్థిక వృద్ధికి ఇంధనాన్ని అందించడానికి భారతదేశ ఇంధన డిమాండ్ కొనసాగుతుందని మరియు రాబోయే సంవత్సరాల్లో విపరీతంగా వృద్ధి చెందుతుందని అన్నారు. ప్రస్తుతం దేశం చమురు వినియోగంలో ప్రపంచంలో 3వ అతిపెద్ద వినియోగదారుగా, 3వ అతిపెద్ద ఎల్పీజీ వినియోగదారుగా, 4వ అతిపెద్ద ఎల్ఎన్‌జి దిగుమతిదారుగా, 4వ అతిపెద్ద రిఫైనర్‌గా, 4వ అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్‌గా ఉందని ఆయన అన్నారు.

రాబోయే రెండు దశాబ్దాల్లో ప్రపంచ ఇంధన డిమాండ్ వృద్ధిలో భారతదేశం 25% వాటాను కలిగి ఉంటుందని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు.

బయో ఫ్యూయల్స్ అలయన్స్ ప్రారంభంతో గ్లోబల్ బయో ఫ్యూయల్ మార్కెట్ ప్రస్తుతం 92 బిలియన్ డాలర్ల నుండి 200 బిలియన్ డాలర్లకు త్వరలో పెరుగుతుందని శ్రీ పూరి చెప్పారు. అయితే, ఇది కథ ముగింపు కాదని..జీవ ఇంధనాలపై అసలు కథ ఇప్పుడే మొదలైందని అన్నారు. 10 శాతం ఎథ్నాల్ మిశ్రమం దిగుమతి బిల్లుపై గణనీయమైన పొదుపుకు దారితీసింది మరియు ఇది 20 శాతం మిశ్రమంతో పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

దేశ వృద్ధిని నిర్ణయించడానికి దాని శక్తి వినియోగాన్ని చూడటమే ఖచ్చితమైన మార్గం అని మంత్రి అన్నారు. మరియు భారతదేశ ఇంధన వినియోగం ప్రపంచ సగటు కంటే 3 రెట్లు. ఇలాగే మరిన్ని సమావేశాలు నిర్వహించాలని మరిన్ని దేశాలు వచ్చేలా ప్రోత్సహించాలని, చర్చలన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

భారత ప్రభుత్వ పెట్రోలియం ఉ సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ హై టెక్నాలజీ (సిహెచ్‌టి), ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ (ఈఐఎల్) మరియు నుమాలిగర్ రిఫైనరీ లిమిటెడ్ (ఎన్ఆర్ఎల్)తో కలిసి న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోన ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కమ్ కన్వెన్షన్ సెంటర్ (భారత్ మండపం) 9-11 అక్టోబర్ 2023లో 26వ ఎనర్జీ టెక్నాలజీ మీట్ (ఈటిఎం) నిర్వహిస్తోంది.

పెట్రోలియం మరియు సహజ వాయువు ఉ కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తేలి, పిఎన్‌జి కార్యదర్శి శ్రీ పంకజ్ జైన్ మరియు ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కకోద్కర్, ఎంఓపిఎన్‌జి హైడ్రోకార్బన్‌లపై సైంటిఫిక్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్,సీఎండీలు, డైరెక్టర్లు మరియు చమురు కంపెనీల సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల సమక్షంలో పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రారంభ సెషన్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరానికి రిఫైనరీ పెర్ఫార్మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ ఉ సక్షం అవార్డ్స్ మరియు ఇన్నోవేషన్ అవార్డులను పెట్రోలియం ఉ సహజ వాయువు మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి విజేతలకు అందించారు. అవార్డుల జాబితా క్రింద ఉంది:

విద్యుదీకరణలో పెరుగుదల, చలనశీలత రంగంలో మార్పులు మరియు శక్తి మిశ్రమంలో పునరుత్పాదకత యొక్క పెరుగుతున్న వాటా కారణంగా గ్లోబల్ ఎనర్జీ ల్యాండ్‌స్కేప్ ఒక నమూనా మార్పును చూస్తోంది. దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడంతోపాటు పెట్రోకెమికల్స్, బయోఫైనింగ్ మరియు గ్రీన్ హైడ్రోజన్‌లతో మరింతగా ఏకీకృతం చేయడం భారతీయ రిఫైనింగ్ రంగం యొక్క సవాలు. అందువల్ల ఈ కార్యక్రమ థీమ్ "ఎమర్జింగ్ ఎనర్జీ ట్రెండ్స్ ఉ ఫ్యూచర్ ఆఫ్ రిఫైనింగ్".

వార్షిక కన్వెన్షన్ కమ్ ఎగ్జిబిషన్ ఇంధన రంగంలో మరియు ముఖ్యంగా రిఫైనింగ్ మరియు పెట్రోకెమికల్స్ రంగాలలో ఇటీవలి పురోగతులు మరియు సాంకేతిక పరిణామాలను బహిర్గతం చేయడానికి రిఫైనర్లు మరియు సాంకేతిక సేవా ప్రదాతలకు వేదికను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 27 టెక్నాలజీ సర్వీస్ ప్రొవైడర్లు ఇంధన రంగంలో ఇటీవలి సాంకేతిక పురోగతిని ప్రదర్శించడానికి స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి భారత్‌తో పాటు ఇతరదేశాల నుండి 1300 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతున్నారు.

ఈఐఎల్ అనేది దక్షిణాసియాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కన్సల్టెన్సీ మరియు ఈపీసీ కంపెనీ హైడ్రోకార్బన్‌లు, మౌలిక సదుపాయాలు, జీవ ఇంధనాలు, మైనింగ్ ఉ మెటలర్జీ, నీరు ఉ వ్యర్థాల నిర్వహణ, సౌర ఉ అణుశక్తి మరియు ఎరువులు వంటి రంగాలలో విస్తృతమైన సేవలను అందిస్తోంది.

ఎన్ఆర్ఎల్ అనేది 3 ఎంఎంటిపిఏ నుండి 9 ఎంఎంటిపిఏకి దాని సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచడానికి ఒక ప్రధాన సమీకృత రిఫైనరీ విస్తరణ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఎంఓపిఎన్‌జి క్రింద షెడ్యూల్-ఏ కేటగిరీ మినీరత్న సిపిఎస్ఈ.

# సిపిజిఆర్ఏఎంఎస్‌పై కేంద్ర మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్ల పనితీరుపై 17వ నివేదిక విడుదల చేసిన డిఏఆర్‌పిజి

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పబ్లిక్ గ్రీవెన్స్ (డిఏఆర్‌పిజి) సెప్టెంబరు, 2023కి సెంట్రల్‌లైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (సిపిజిఆర్ఏఎంఎస్) నెలవారీ నివేదికను విడుదల చేసింది. ఇది ప్రజా ఫిర్యాదుల రకాలు మరియు వర్గాలను మరియు పరిష్కరించే స్వభావం యొక్క వివరణాత్మక విశ్లేషణను అందిస్తుంది.డిఏఆర్‌పిజి ప్రచురించిన కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలపై ఇది 17వ నివేదిక.

సెప్టెంబరు, 2023 పురోగతి కేంద్ర మంత్రిత్వ శాఖలు/విభాగాలు పరిష్కరించిన 1,06,810 ఫిర్యాదులను సూచిస్తుంది. 2023 సంవత్సరంలో కేంద్ర మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్‌లలో సగటు ఫిర్యాదుల పరిష్కార సమయం జనవరి నుండి సెప్టెంబర్ వరకు 19 రోజులు. ఈ నివేదికలు 10-దశల సిపిజిఆర్ఏఎంఎస్ సంస్కరణల ప్రక్రియలో భాగంగా ఉన్నాయి. వీటిని పరిష్కరించడంలో నాణ్యతను మెరుగుపరచడం మరియు సమయాన్ని తగ్గించడం కోసం డిఏఆర్‌పిజి ద్వారా స్వీకరించబడింది.

సెప్టెంబర్, 2023లో బిఎస్ఎన్ఎల్ కాల్ సెంటర్ 87,520 మంది పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించింది. వీరిలో సుమారు 39% పౌరులు తమ సంబంధిత ఫిర్యాదులకు అందించిన పరిష్కారం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఐఐటీ-కాన్పూర్ అభివృద్ధి చేసిన ఐజీఎంఎస్ 2.0 మరియు ఆటోమేటెడ్ అనాలిసిస్‌ను త్రీ డాష్‌బోర్డ్ పోర్టల్‌లో 29 సెప్టెంబర్ 2023న గౌరవనీయమైన కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభించారు.ఐఐటీ కాన్పూర్ అవగాహనా ఒప్పందాన్ని అనుసరించి ఇంటెలిజెంట్ గ్రీవెన్స్ మానిటరింగ్ సిస్టమ్ (ఐజిఎంఎస్) 2.0 డ్యాష్‌బోర్డ్‌ను అమలు చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యాలతో సిపిజిఆర్ఏఎంఎస్ అప్‌గ్రేడ్ చేయడానికి డిఆర్ఆర్‌పిజి.డ్యాష్‌బోర్డ్ దాఖలు చేసిన ఉ పరిష్కరించబడిన ఫిర్యాదులు, రాష్ట్రాల వారీగా ఉ జిల్లాల వారీగా దాఖలు చేయబడిన ఫిర్యాదులు మరియు మంత్రిత్వ శాఖల వారీగా డేటా యొక్క తక్షణ పట్టిక విశ్లేషణను అందిస్తుంది. అంతేకాకుండా ఫిర్యాదు యొక్క మూల కారణాన్ని గుర్తించడానికి డ్యాష్‌బోర్డ్ అధికారులకు సహాయం చేస్తుంది.

సెప్టెంబర్ 29, 2023న భారత్ జీపిటి బృందంతో డిఏఆర్‌పిజి నాన్-డిస్క్లోజర్ అగ్రిమెంట్ (ఎన్‌డిఏ)పై సంతకం చేసిందని కూడా నివేదిక పేర్కొంది. ప్రతి భారతీయుడు అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడానికి అందుబాటులో ఉండే భారతీయ సందర్భ డేటాను రూపొందించే ఆలోచనను భారత్‌జీపీటీ కలిగి ఉంది.ఎన్‌డీఏ ఆధ్వర్యంలో డిఏఆర్‌పిజి భారత్ జీపీటీతో డేటాను పంచుకుంటుంది. వారు సిపిజిఆర్ఏఎంఎస్ కోసం పెద్ద భాషా నమూనాను రూపొందించారు.

సెప్టెంబర్, 2023లో సిపిజిఆర్ఏఎంఎస్ పోర్టల్‌లో 109098 పీజీకేసులు అందాయి. వీటిలో 106810 పీజీ కేసులు పరిష్కరించబడ్డాయి మరియు 30 సెప్టెంబర్ 2023 నాటికి 66835 పీజీ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

సెంట్రల్ సెక్రటేరియట్‌లో పెండింగ్‌లు ఆగస్ట్, 2023 చివరి నాటికి 63461 పీజీ కేసుల నుండి సెప్టెంబర్ 2023 చివరి నాటికి 66835 పీజీ కేసులకు పెరిగాయి.

సెప్టెంబర్ 2023లో 20868 అప్పీళ్లు రాగా 19640 అప్పీళ్లను పరిష్కరించారు. సెంట్రల్ సెక్రటేరియట్‌లో సెప్టెంబర్, 2023 చివరి నాటికి 24258 పీజీ అప్పీల్స్ పెండింగ్‌లో ఉన్నాయి

సెంట్రల్ సెక్రటేరియట్‌లో అప్పీళ్ల పెండెన్సీ ఆగస్ట్, 2023 చివరి నాటికి 23030 అప్పీళ్ల నుండి సెప్టెంబర్ 2023 చివరి నాటికి 24258 అప్పీళ్లకు పెరిగింది.

వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ శాఖ మరియు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెప్టెంబర్, 2023 గ్రూప్ ఏ లోని ఫిర్యాదుల పరిష్కార అసెస్‌మెంట్ ఉ ఇండెక్స్‌లో అగ్రగామిగా ఉన్నాయి

ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు నీతి ఆయోగ్ సెప్టెంబరు, 2023 గ్రూప్ బీలో ఫిర్యాదుల పరిష్కార అసెస్‌మెంట్ ఉ ఇండెక్స్‌లో అగ్రగామిగా ఉన్నాయి.

# వేదిక్ వర్సిటీ వి సి గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య రాణి సదాశివమూర్తి

తిరుపతి, అక్టోబర్ 12: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయానికి పూర్తిస్థాయి (రెగ్యులర్) ఉపకులపతిగా ఆచార్య రాణి సదాశివమూర్తి ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. చాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆయన్ని నియమించారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఆచార్య రాణి సదాశివమూర్తి ఈరోజు సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి పాదాల చెంత ఉన్న శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతిగా అవకాశం రావడం స్వామి అనుగ్రహంగా, నా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.

ఈ అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గౌ. అబ్దుల్ నజీర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా పాలకమండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డికి, టీటీడీ ఈఓ ఏవి ధర్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచంలోనే వేదాల అధ్యయనం, పరిశోధన కోసం ఉన్నటువంటి ఏకైక విశ్వవిద్యాలయమని, దీనికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. వేదాల పరిశోధన, తాళపత్రాల పరిశోధన, సంరక్షణ కోసం తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు. విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఏవి రాధేశ్యామ్, అకడమిక్ డీన్ గోళి సుబ్రహ్మణ్య శర్మ, ఫైనాన్స్ ఆఫీసర్ అంజిరెడ్డి అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసు బెయిల్ విచారణ 17వ తేదీకి కోర్టు వాయిదా

అమరావతి అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఏపీ మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం అధినేత చంద్ర బాబు నాయుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోరు గురువా రం విచారణ జరిపింది. స్కిల్ డెవల ప్‌మెంట్ కేసులో బెయిల్ కోరుతూ చంద్రబాబు నాయుడు తరఫున న్యాయవాదులు బెయిల్ దాఖలు చేయగా.. విచారణను ఈ నెల 17వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ఈ సందర్భంగా పిటిషన్‌పై కౌంటర్‌ను దాఖలు చేయాలని సీఐడీని కోర్టు ఆదేశించింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.గత 33 రోజులుగా ఆయన సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉంటూ వస్తున్నారు. ఇదిలా ఉండగా.. విజయవాడ ఏసీబీ కోర్టులో పలు కేసులు విచారణకు రానున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ కోసం చంద్రబాబు తరఫున న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉన్నది. అలాగే అంగళ్లకు సంబంధించిన కేసు ముందస్తు బెయిల్‌పై విచారణ జరుగనున్నది. అదే సమయంలో ఫైబర్‌నెట్ కేసులో సీఐటీటీ వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ వారెంట్‌పై విచారణకు ఏసీబీ కోర్టు సమ్మతించింది. దీనిపై మధ్యాహ్నం కోర్టు వాదనలు వినవున్నది. ఆ త ర్వాత తీర్పును వెలువరించే అవకాశాలు న్నాయి.

# డిజిటల్ పరివర్తన కై జనాభా స్థాయి లో విజయవంతం గా అమలు పరచిన డిజిటల్ పరిష్కారాల ను శేర్ చేసుకొనే రంగం లో సహకారం అనే అంశంపై అవగాహన

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:డిజిటల్ పరివర్తన కై జనాభా స్థాయి లో విజయవంతం గా అమలు పరచినటువంటి డిజిటల్ పరిష్కారాల ను శేర్ చేసుకొనే రంగం లో సహకారం కోసం భారతదేశం గణతంత్రాని కి చెందిన ఎలక్ట్రానిక్స్ ఎండ్ ఇన్ ఫర్ మేశన్ టెక్నాలజీ ల మంత్రిత్వ శాఖ (ఎమ్ఇఐటివై) కి మరియు పపువా న్యూ గినీ యొక్క ఇన్ ఫర్ మేశన్ ఎండ్ కమ్యూనికేశన్స్ మంత్రిత్వ శాఖ కు మధ్య 2023 జులై 28 వ తేదీ న సంతకాలు జరిగిన ఒ

# సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా

## - డిసెంబర్ 27న ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సింగరేణి (గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదాపడ్డాయి. సింగరేణి అభ్యర్థన మేరకు డిసెంబర్ 27న ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి ఎలక్షన్స్‌ను వాయిదావేయడానికి అంగీకరించింది. నవంబర్ 30వ తేదీలోపు ఎన్నికల తుది జాబితాను రూపొందించి కార్మిక శాఖకు సమర్పించాలని సింగరేణి యాజమాన్యాన్ని న్యాయస్థానం ఆదేశించింది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని పేర్కొంది. ఈ మేరకు రేపటిలోగా హామీ పత్రం సమర్పించాలని స్పష్టం చేసింది. అక్టోబర్‌లోగా గుర్తింపు సంఘానికి ఎన్నికలు నిర్వహించాలన్న సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ సింగరేణి యాజమాన్యం అప్పీల్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారించిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది.కాగా, అక్టోబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేయాలని కోరడం లేదని, ఆ గడువును పొడిగించాలని మాత్రమే కోరుతున్నామని యాజమాన్యం తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులంతా శాసనసభ ఎన్నికల విధుల్లో తలమునకలయ్యారని, ఈ పరిస్థితుల్లో అక్టోబర్ నాటికి ఎన్నికలను నిర్వహించడం కష్టమని వివరించారు. ఆరు జిల్లాల్లో 15 యూనియన్లకు 40 వేల మంది కార్మికులు ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికల కారణంగా సింగరేణి ఎన్నికల నిర్వహణకు సహకరించలేమని కలెక్టర్లు చెప్పారని తెలిపారు. 15 యూనియన్లల్లో 13 యూనియన్లు ఎన్నికల వాయిదాకు అంగీకరించాయని చెప్పారు. దీనిపై కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వర్కర్స్ యూనియన్లను ఆదేశించిన కోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది.

# బ్రహ్మోస్ మిస్సైల్ పరీక్ష విజయవంతం..!

న్యూ డిల్లీ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భారత వైమానిక దళం తూర్పు ద్వీపసముద్ర తీరప్రాంతానికి సమీపంలో బ్రహ్మోస్ మిస్సైల్ ఎర్త్ టూ ఎర్త్ వెర్షన్‌ను విజయవంతంగా పరీక్షించింది. టెస్ట్ ఫైర్ విజయవంతమైందని, మిషన్ అన్ని లక్ష్యాలను సాధించిందని సాధించిందని ఎయిర్‌ఫోర్స్ పేర్కొంది. ఈ సందర్భంగా మిస్సైల్‌కు సంబంధించిన టెస్ట్ ఫైరింగ్‌కు సంబంధించిన వీడియోను సైతం ట్వీట్ చేసింది. కిలోమీటరు దూరంలోని లక్ష్యాలను మిస్సైల్ చేధించనున్నది. బ్రహ్మోస్ మిస్సైల్ పిన్‌పాయింట్ ఖచ్చితత్వంతో లక్ష్యాన్ని విజయవంతంగా చేధించగా.. భారతీయ అమ్ములపొదిలో మరో 'బ్రహ్మాస్త్రం' చేరనున్నది. బ్రహ్మోస్ మిస్సైల్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించిందని రక్షణ శాఖ అభినందించింది.

# జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్ భారతదేశం క్రిటికల్ సెక్టార్ సైబర్ భంగిమను బలోపేతం చేయడానికి 'భారత్ ఎన్సీఎక్స్ 2023' 2వ ఎడిషన్‌ను

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్, డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ రాజిందర్ ఖన్నా నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ లెఫ్టినెంట్ జనరల్ ఎంయూ నాయర్‌లతో కలిసి 'భారత్ ఎన్సీఎక్స్ 2023'ని ఈరోజు ప్రారంభించారు. నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఎక్సర్‌సైజ్ 2023 2వ ఎడిషన్ 'భారత్ ఎన్సీఎక్స్ 2023' 2023 అక్టోబర్ 09 నుండి 20 వరకు పన్నెండు రోజుల పాటు హైబ్రిడ్ వ్యాయామంగా నిర్వహించబడుతుంది, ఇది ప్రభుత్వ/క్లిష్ట రంగ సంస్థల సీనియర్ మేనేజ్‌మెంట్ టెక్నికల్ సిబ్బందికి శిక్షణనిస్తుంది. సమకాలీన సైబర్ బెదిరింపులు సైబర్ సంఘటనలు ప్రతిస్పందనపై పబ్లిక్ ప్రైవేట్ ఏజెన్సీలు. ఈ కార్యక్రమాన్ని నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ (ఎన్ఎస్సీఎన్), ప్రభుత్వం నిర్వహిస్తోంది. రాష్ట్రీయ రక్ష విశ్వవిద్యాలయం తో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంటుంది. ఈ ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ 300 మందికి పైగా పాల్గొనేవారికి ఏకీకృత వేదికగా పనిచేస్తుంది, విభిన్నమైన ప్రభుత్వ ఏజెన్సీలు, ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ రంగానికి ప్రాతినిధ్యం వహిస్తుంది, శిక్షణా సెషన్‌లు, లైవ్ ఫైర్ స్ట్రాటజిక్ వ్యాయామాల ద్వారా క్లిష్టమైన సమాచార అవస్థాపనను రక్షించడానికి దృఢంగా కట్టుబడి ఉంది. ఇన్‌ట్రూషన్ డిటెక్షన్స్, మాల్వేర్ ఇన్ఫర్మేషన్ షేరింగ్ ప్లాట్‌ఫారమ్, వల్నరబిలిటీ హ్యాండ్లింగ్ ఉ పెనెట్రేషన్ టెస్టింగ్, నెట్‌వర్క్ ప్రోటోకాల్స్ ఉ డేటా ఫ్లోస్, డిజిటల్ ఫోరెన్సిక్స్ మొదలైన అనేక కీలకమైన సైబర్ సెక్యూరిటీ విభాగాలపై పాల్గొనే వారికి శిక్షణ ఇవ్వబడుతుంది.

భారత్ ఎన్సీఎక్స్ ఇండియా సైబర్ బెదిరింపులను బాగా అర్థం చేసుకోవడానికి, సంసిద్ధతను అంచనా వేయడానికి సైబర్ సంక్షోభ నిర్వహణ సహకారం కోసం నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి వ్యూహాత్మక నాయకులకు సహాయం చేస్తుంది. ఇది సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు, టీమ్‌వర్క్, ప్లానింగ్, కమ్యూనికేషన్, క్రిటికల్ థింకింగ్ డెసిషన్ మేకింగ్‌లను అభివృద్ధి చేయడంలో పరీక్షించడంలో కూడా సహాయపడుతుంది. భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ అజయ్ కుమార్ సూద్ ఒక అద్భుతమైన కీలకోపన్యాసం చేయడానికి వేదికపైకి వచ్చారు, అది లోతుగా ప్రతిధ్వనించింది. డాక్టర్ సూద్ ఉద్వేగభరితమైన ప్రసంగం సైబర్ వర్క్‌ఫోర్స్‌లో నైపుణ్యాన్ని పెంపొందించడం అత్యంత ప్రాముఖ్యతను నొక్కిచెప్పింది, సైబర్ యోధుల బలీయమైన సైన్యంగా పరిణామం చెందడానికి హాజరైన వారిని ప్రేరేపించింది. అతని ప్రసంగం భారతదేశం సైబర్ సెక్యూరిటీ రక్షణను బలోపేతం చేయడానికి పునాది స్తంభాలుగా నిరంతర అభ్యాసం నైపుణ్యం పెంపకంపై బలమైన ప్రాధాన్యత నిచ్చింది. అతను తన ప్రసంగంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) రక్షణ, హార్డ్‌వేర్ భద్రతా అవసరాలు పోస్ట్ క్వాంటం క్రిప్టోగ్రఫీ ప్రాముఖ్యతను కూడా చెప్పాడు, అదే సమయంలో "క్వాంటం సేఫ్"గా మారవలసిన అవసరం గురించి మాట్లాడాడు. ఈవెంట్ ప్రాముఖ్యతను మరింత మెరుగుపరుస్తూ, లెఫ్టినెంట్ జనరల్ నాయర్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్, భారతదేశ సైబర్ డొమైన్ వ్యూహాత్మక అవలోకనాన్ని అందించారు. అతని అంతర్దృష్టులు సైబర్ బెదిరింపుల అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యాన్ని ప్రకాశవంతం చేశాయి, దేశం డిజిటల్ ఆస్తులను రక్షించడంలో సామూహిక అప్రమత్తత కీలక పాత్రను నొక్కిచెప్పాయి. ఈ సందర్భంగా రాష్ట్రీయ రక్ష విశ్వవిద్యాలయం డైరెక్టర్ కల్నల్ నిధీష్ భట్నాగర్ సైబర్ భద్రత పట్ల భారత ప్రభుత్వం చూపుతున్న తిరుగులేని నిబద్ధతను కొనియాడారు. భారతదేశం సైబర్-భద్రతకు భరోసా ఇవ్వడంలో, ముఖ్యంగా విస్తృతమైన డిజిటలైజేషన్ విస్తరించిన ముప్పు ఉపరితలం సైబర్ భద్రతలో శ్రామికశక్తి అభివృద్ధికి ఒక అడుగు వర్ణించబడిన యుగంలో ఇటువంటి కార్యక్రమాల కీలక పాత్రను ఆయన హైలైట్ చేశారు. ఇంకా, భారత్ ఎన్సీఎక్స్ 2023 భారతీయ సైబర్ సెక్యూరిటీ స్టార్టప్‌లు మైక్రో, స్మాల్ మీడియం-సైజ్ ఎంటర్‌ప్రైజెస్ ఆవిష్కరణ స్థితిస్థాపకతను గుర్తించే ప్రత్యేక ప్రదర్శనను ప్రదర్శిస్తుంది. ఈ ఎగ్జిబిషన్ ఈ డైనమిక్ ఎంటిటీలు అభివృద్ధి చేసిన అత్యాధునిక పరిష్కారాలు సాంకేతికతలపై దృష్టి సారిస్తుంది, భారతదేశం సైబర్ సెక్యూరిటీ పర్యావరణ వ్యవస్థను పటిష్టం చేయడంలో వారి కీలక పాత్రను నొక్కి చెబుతుంది.

భారత్ ఎన్సీఎక్స్ 2023 ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ రంగానికి చెందిన 200 మందికి పైగా చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్‌లను సేకరిస్తూ ప్రతిష్టాత్మకమైన కాన్క్లేవ్‌ను నిర్వహిస్తుంది. పరిశ్రమల ప్రముఖుల ఈ ప్రత్యేక సమావేశం అభివృద్ధి చెందుతున్న సైబర్ ముప్పు ల్యాండ్‌స్కేప్‌పై లోతైన చర్చలు చర్చల కోసం ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తుంది.

# ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహించాలి - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

కరీంనగర్, అక్టోబర్ 12:పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహించి వారి విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు పాఠశాలలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం స్వీకరించాలని, ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా నేర్చుకోవాలని, బాగా చదువుకుంటే మన ఆశయాలు నెరవేరుతాయని కలెక్టర్ తెలిపారు.

ప్రాథమిక పాఠశాల ఆవరణలో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేయాలని, సదరు న్యూట్రి గార్డెన్ లో పెంచిన తాజా కూరగాయలతో విద్యార్థులకు ఆహారాన్ని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ దాడుల్లో 25మంది ఎర్రస్మగ్లర్లు అరెస్టు

తిరువతి, అక్టోబర్ 12: రాయలసీమ ప్రాంతంలోని రెండు జిల్లాల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధక టాస్క్ ఫోర్స్ నిర్వహించిన దాడుల్లో 25మంది స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈరోజు మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముందుగా అందిన సమాచారం ప్రకారం టాస్క్ ఫోర్సు డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబుల అధ్వర్యంలో కడప, రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐలు నరేష్, ఆలీబాషా తమ బృందాలతో కర్నూలు జిల్లాలో కూంబింగ్ చేపట్టారు.

చాగలమర్రి దగ్గర ఇరమదక వైపు వస్తున్న లారీని తనిఖీ చేయగా, అందులో 22మంది స్మగ్లర్లు కనిపించారు. వారి ద్వారా సిరసెళ్ల రిజర్వు ఫారెస్టు నందు డంప్ చేసిన 11ఎర్రచందనం దుంగలను, లారీని స్వాధీనం చేసుకున్నారు. వీరిని తమిళనాడు ధర్మపురి జిల్లాకు చెందిన తెర్తగిరి పెరియస్వామి (42), పళని ఆండి (49), తిరువన్నామలై జిల్లా రాజేంద్రన్ చిన్నపయ్యన్ (60), కుమార్ మాణిక్యం (43), బాబు చిన్నవేలయ్యన్ (37), రమేష్ చిన్నస్వామి (38), రఘుపతి (23), అన్నామలై (29), ధర్మపురి జిల్లా చిన్నరాజి రామన్(33), చిన్నరాజిమూచితీర్థన్ (33), తిరువన్నామలై జిల్లా ప్రకాష్ (20), హరికృష్ణన్ (23), సెల్వరాజిరామన్ (45), తీర్థగిరి చిన్నతీర్థన్ (48), రాజమణి (37), రామన్ (24), లక్ష్మణన్ (24), సతీష్ కుమార్ (19), విశ్వనాథన్ (27), ధర్మపురి జిల్లా రవి (37), ఏపీ జిల్లా నంద్యాల టౌన్ జి. దాస్ (56), షేక్ అబ్దుల్ సత్తార్ (41)లుగా గుర్తించారు.

అదేవిధంగా టాస్క్ ఫోర్స్ ఆర్ఐ చిరంజీవులు, ఆర్ఎస్ఐ మురళీధర్ రెడ్డిల బృందం అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ నుంచి రాజంపేట చిట్వేల్ రేంజ్ రెడ్డివారిపల్లి వైపు కూంబింగ్ చేపట్టారు. పెద్దకోన వంక వద్ద కొందరు వ్యక్తులు రెండు మోటారు సైకిళ్లు పక్కన పెట్టి అనుమానాస్పదంగా కనిపించారు. వీరు టాస్క్ ఫోర్సు అధికారులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా.. వారిలో ముగ్గురిని పట్టుకున్నారు. వారి వద్ద 10ఎర్రచందనం దుంగలను, మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని రైల్వే కోడూరు మండలానికి చెందిన కనవర్తి చంద్రశేఖర్ (31), కనపర్తి హరిబాబు (35), తిరుపతి కొర్లగుంటకు చెందిన దగ్గుపాటి ప్రవీణ్ కుమార్ (35)లను అరెస్టు చేశారు. ఈ రెండు కేసులను సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రఫీలు తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈరోజు దాడుల్లో టన్నుకు పైగా పట్టుబడిన దుంగల విలువ రూ.60లక్షలు ఉండవచ్చునని అంచనా వేశారు. ఆపరేషన్లలో పాల్గొన్న సిబ్బందికి కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులను ప్రకటించారు.

# సంక్షేమ పాలన కేసీఆర్‌కే సాధ్యం.. ఎమ్మెల్యే దాసరి

కరీంనగర్, అక్టోబర్ 12:సంక్షేమ పాలన ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, రెడ్డి సంఘం బోర్డు మెంబర్ కోమటిరెడ్డి కిషన్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే దాసరి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే దాసరి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం దాసరి మాట్లాడుతూ? సంక్షేమ పథకాల అమలులో తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ రాష్ట్రం మారిందన్నారు. అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 119 స్థానాలలోనూ పోటీ -పాలేరు బరిలో వైఎస్ షర్మిల

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటి నిజం ప్రతినిధి) తెలంగాణలో అన్ని స్థానాలకు పోటీ చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నిర్ణయించింది..నేడు హైదరాబాద్ లో ఆ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలా రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గం సమావేశమైంది.. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.. మొత్తం 119నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులను పోటీకి దింపాలని నిర్ణయించింది.. పాలేరు నుంచి షర్మిల బరిలో నిలువనున్నారు.. అలాగే పోటీ చేయాలని భావిస్తున్న అభ్యర్థులు తమ దరఖాస్తులు పార్టీ కార్యాలయంలో అందజేయాలని షర్మిల పిలుపు ఇచ్చారు.. ఈ ఎన్నికలలో తమ పార్టీ అధికార పార్టీతో సహా అన్ని పార్టీలకు గట్టి పోటి ఇవ్వనుందని పేర్కొన్నారు. బ్రదర్ అనిల్,విజయమ్మ గారిని కూడా పోటీ పెట్టాలని డిమాండ్ ఉందని, దీనిని పరిశీలిస్తున్నామని అన్నారు. అవసరం అయితే అనిల్ ,,విజయమ్మ సైతం పోటీ చేస్తారన్నారు..

కాగా, కాంగ్రెస్ తో కలిసి వెళ్తే ప్రజా వ్యతిరేక ఓటు చీలదు అనుకున్నామని, అందుకే ఆ పార్టీతో చర్చలు జరిపామన్నారు..విడిగా పోటీ చేసినట్లయితే ప్రజా వ్యతిరేక ఓటు చీల్చిన అపఖ్యాతి వస్తుందనే భావనతో కాంగ్రెస్ తో కలసి పోటీ చేయాలని అనుకున్నామన్నారు.. దీనికోసం నాలుగు నెలలు ఎదురు చూశామని, అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు.. అందుకే ఒంటరిగా బరిలోకి దిగుతున్నామని, తెలంగాణలో వైఎస్ ఆర్ పాలన తీసుకువస్తామని షర్మిల అన్నారు.

# నా ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ లోనే.. కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ,, అక్టోబర్ 12: తన ప్రాణం ఉన్నంతవరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు కనగల్ మండలం ధర్వేశుపురంలో కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ? తన పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిస్తే బీజేపీ పార్టీలోకి వెళ్తున్నాడని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రాణం పోయినా బీజేపీలోకి వెళ్లనని, ప్రాణం పోయిన తర్వాత కూడా తన శవం మీద కూడా కాంగ్రెస్ పార్టీ జెండానే ఉంటుందన్నారు.

బీఆర్ఎస్ పార్టీ అడుగులకు మడుగులల్లుతున్న పోలీసు అధికారులను, ఇతర అధికారులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో వదలమని స్పష్టం చేశారు.

ప్రభుత్వ అధికారులు, పోలీసులపై తమకు గౌరవం ఉందని? ఆ గౌరవాన్ని నిలబెట్టుకొని పనిచేయాలని సూచించారు. లేనిపక్షంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంగతి చూస్తామని హెచ్చరించారు. ఈ దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకోవాలన్నారు. ఆ పండుగ రోజు రావణ కాష్ఠం మాదిరిలా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దహనం చేయాలన్నారు. మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ పార్టీపై నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని, సోనియాగాంధీని విమర్శించే స్థాయి ఆయనకు లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఏ స్థాయిలో ఉన్నా రాజకీయ జీవితం ప్రసాదించిన నల్లగొండ నియోజకవర్గాన్ని మరువనున్నారు. 6 గ్యారెంటీ స్కీములను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. ఈనెల 15న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటించడం జరుగుతుంది వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 75 స్థానాలలో విజయం సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీంల కరపత్రాలను ఎంపీ ఆవిష్కరించారు.

# ఎన్నికలపై పోలీసు సిబ్బందికి శిక్షణ

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటి నిజం ప్రతినిధి) ఎన్నికల నియమావళి అమలు చేయడం, ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలు, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై బుధవారం సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్ల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర బుధవారం జూమ్ మీటింగ్ ద్వారా అధికారులకు ఎన్నికల నిర్వహణ, భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు, ఎన్నికల నియమావళి అమలు చేయడం, నియమావళిని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు, ఎన్నికల నియమా వళి ఉల్లంఘనల పరిధిలోకి వచ్చే అంశాలు.. తదితర అంశాలను సీపీ స్పష్టంగా అధికారులకు వివరించారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా లీగల్ అడ్వైజర్ ఏవూరి రాములు మాట్లాడుతూ.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అవసరమైన న్యాయపరమైన అంశాలు, పీపుల్స్ యాక్ట్, ఇండియన్ పీనల్ కోడ్, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, మోటారు వెహికిల్ యాక్ట్, ముందుజాగ్రత్త చర్యలు.. తదితర అంశాలపై అవగాహన కల్పించారు. క్రైమ్ డీసీపీ కమలేశ్వర్ మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన నేరస్తులపై ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఆర్ఈ అధికారుల సహకారంతో కేసులు నమోదు చేసే అంశాలను వివరించా రు. ఈ శిక్షణా కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ యోగేశ్ గౌతమ్, బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, మేడ్చల్ డీసీపీ శబరీశ్, శంషాబాద్ డీసీపీ నారాయణ రెడ్డి, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, మాదాపూర్ డీసీపీ సందీప్, ఎలక్షన్ సెల్ డీసీపీ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

# రాజకీయ ప్రకటనలపై పకడ్బందీగా పర్యవేక్షించాలి- కలెక్టర్ డా.బి.గోపి

కరీంనగర్, అక్టోబర్ 12:రాజకీయ ప్రకటనలపై పకడ్బందీగా పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.బి. గోపి అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా వివిధ మాద్యమాల ద్వారా ప్రసారమయ్యే ప్రకటనలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రచారం కోసం అవసరమయ్యే అనుమతుల జారీ కోసం ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటి (యం.సి.యం.సి) కేంద్రాన్ని, మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.బి. గోపి ప్రారంభించారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ లో 2వ అంతస్తులోగల జిల్లా శిక్షణ కేంద్రం (ఎమ్ సి హెచ్)లో ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటి (యం.సి.యం.సి) ని, మీడియా సెంటర్ ను సీపీ, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. తెలంగాణలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల కోసం భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ను ప్రకటించిన క్రమంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో వివిధ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో బాగంగా గురువారం యం.సి.యం.సి. ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కమిటీ సభ్యులు నిరంతరం వివిధ వార్తాపత్రికలు, టెలివిజన్, ఇతర ప్రసార మాద్యమాల ద్వారా ప్రసారమయ్యే చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలను తనిఖీ చేయడంతో పాటు ప్రసారాలు, ప్రకటనలు వచ్చినట్లయితే ఎప్పటికప్పుడు వాటికి సంబంధించిన నివేదికలను రూపొందించి ఎన్నికల అధికారులకు పంపించాలని సూచించారు. ప్రకటనలకు సంబంధించి యం.సి.యం.సి అనుమతి పొందే విధంగా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో సీ వీ ఎల్.సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డీఆర్ఓ (ఇంచార్జీ) పవన్ కుమార్, సమాచార శాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ కలీం, ఉపకార్యనిర్వహక సమాచార ఇంజనీర్ సి.హెచ్.కొండయ్య, ఏఓ సుధాకర్, డీఐఓ శివరాములు, డీవైఓ వెంకటరాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య కలకలం..

నిజామాబాద్, అక్టోబర్ 12: నిజామాబాద్ జిల్లాలో ఓ యువకుడు గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది. నిజామాబాద్ నగరంలోని ఆదర్శ నగర్ ప్రాంతానికి చెందిన రాపల్లి వెంకట్ (35) అనే యువకుడు బుధవారం రాత్రి కత్తితో గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఇవాళ ఉదయం సమాచారం తెలుసుకున్న మూడవ టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వెంకట్ మూడు సంవత్సరాల క్రితం వినాయక్ నగర్ కు చెందిన ఉషా అనే యువతిని వివాహం చేసుకున్నాడు. భార్యభర్తల మధ్య చిన్నపాటి గొడవ పడి భార్య తల్లిగారింటికి వెళ్ళింది.

ఆరు నెలల క్రితం తల్లి మరణించగా, కట్టుకున్న భార్య లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై బు

# అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి : కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 12: త్వరలో జరుగబోయే శాసనసభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అకౌంటింగ్ టీం సభ్యులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్ లను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గంలో జరగనున్న ఎన్నికలలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలు అన్నింటిని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి, వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియోను పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందిస్తారని, అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటింగ్ టీం నోడల్ అధికారి, డి.టి.ఓ. రాజేశ్వర్, అకౌంటింగ్ టీం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, రేడియో లలో ప్రకటనలకు సమాచార శాఖ నిర్ధారించిన రేట్లను పరిగణంలోకి తీసుకుంటాము - జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ రాజర్షి షా,

మెదక్, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): లఃఅభ్యర్థి ఖర్చుపై ఎన్నికల నియమావళి సెక్షన్ డి లో స్పష్టంగా పేర్కొనడం జరిగిం దని, ఆ మేరకు రోజు వారి ఖర్చు వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్ల తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ అభ్యర్థి చేసిన ప్రతి ఖర్చును లెక్కలో చూపాలన్నా రు. వివిధ సెక్షన్ ల క్రింద ఏమేమి ఖర్చు చేస్తే ఎలా లెక్కిస్తారో కలెక్టర్ వారికి వివరించారు. సభలు, ర్యాలీలు, సమావేశాలకు ముందస్తుగా పోలీసుల అనుమతి పొందాలని, ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పద్ధతిన అనుమతి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రకటనలు, కరపత్రాలు, పోస్టర్ల ముద్రణకు సంబంధించి అనుమతి పొందాలని, ముద్రాణా సంస్థలు ఎన్ని ప్రతుల్లో ముద్రించారో, ప్రింటర్ పేరు, మొబైల్ నెంబర్ పొందువరచాలన్నారు. వాహనాల వినియోగంపై అనుమతి పొందాలన్నారు. అభ్యర్థి నామినేషన్ సందర్భంగా దాఖలు చేసి ఫార్మ్-26 అఫిడవిట్ లో తప్పని సరిగా అన్ని అంశాలు పూరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యయ నియంత్రణకు సంబందించిన బుక్ లెట్ తో పాటు షామియానా, కుర్చీలు, బల్లలు, మైకు, బ్యానర్లు, ఫ్లెక్సీలు,భోజనం,, హోటల్ రూమ్స్ ,వాహనాల అద్దె తదితర వాటికి సంభందించి నిర్ధారించిన రేట్ కార్డు ప్రతులను అందజేస్తూ అట్టి ధరలపై రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలను తీసుకున్నారు. . అదేవిధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, రేడియో లలో ప్రకటనలకు సంబంధించి సమాచార శాఖ నిర్ధారించిన రేట్ కార్డులను వారికి అందజేశారు. వ్యవ నియంత్రణకు కట్టుదిట్టంగా అమలు పరచుటకు ఎన్నికల యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకున్నదని అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలను తనిఖీ చేస్తామని, , క్షేత్ర ;స్థాయిలో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు పట్టుకుంటారని అన్నారు. ఖర్చులకు సంబంధించి మూడు సార్లు క్రాస్ చెక్ చేస్తారని అన్నారు. ఎన్.ఓ.పి ఐ.టి. శాఖ వారు పట్టుకున్నా డబ్బులకు సరైన ఆధారాలు చూపిస్తే తిరిగి అప్పగిస్తావన్నారు. ఈ సమావేశంలో జి ఆంజనేయులు , ఎఐఐ , ఓఆ ఆష్టల్ టీడీపీ , గడ్డం శ్రీనివాస్ బిజెపి , అఊ నర్సింలు బి ఆర్ ఎస్ , కె మల్లేశం సి పి ఏం , సయ్యద్ ఇష్రత్ అలీ ంఎఓఎఓ , టి కె ఖలీల్ సిపిఐ , కె నర్సింలు బి ఎన్ పి, ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై జగన్ పై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత

అమరావతి, అక్టోబర్ 12:లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు విద్యుత్ కోతలతో నిలువునా దెబ్బతింటున్నాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. పంటలు ఎండుతున్న తీరు చూసి రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే ఈ గుడ్డి ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆమె నిలదీశారు. శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి మండల వ్యాప్తంగా గత రెండు నెలలుగా విద్యుత్ కోతలతో పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ విషయంపై పరిటాల సునీత క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతుల ఇబ్బందులు తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగా కనగానపల్లి మండలం నరసంవల్లి పంచాయతీలోని గుదివాండ్లపల్లి, సోమరవాండ్లపల్లి, నరసంపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించారు. రైతులతో నేరుగా మాట్లాడారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో చీనీ, అరటి, టమోటా, వరి, వేరుసెనగ తదితర పంటలు సాగు చేస్తున్నారు. విద్యుత్ కోతల కారణంగా ఇప్పటికే వరి పంట ఎండిపోయిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

టమోటా, చీనీ పంటలు కీలక దశలో ఉన్నాయని.. ఇలాంటి సమయంలో 9గంటలు కాదు కదా.. కనీసం 3గంటలు కూడా విద్యుత్ అందడంలేదన్నారు. దీంతో బత్తాయి మొక్కల పూత, పిందె రాలిపోతోందని కన్నీరు పెట్టుకున్నారు. ఇప్పటికే పంటలకు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టామని.. ఇలాంటి పరిస్థితుల్లో పెట్టిన పెట్టుబడి కాదు కదా.. కనీసం ఒక్క రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని మాజీ మంత్రి సునీత దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు విద్యుత్ సరఫరా సరిగా లేక లో ఓల్టేజ్ కారణంగా మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయన్నారు. నరసంపల్లి పంచాయతీలోనే గత నెలలో 35 మోటర్ల వరకు లో వోల్టేజ్ వల్ల కాలిపోయాయని? నిన్న ఒక్కరోజు లో వోల్టేజ్ వల్ల 15 మోటర్ల వరకు కాలిపోయాయన్నారు.

ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. ఎన్నికల ముందు 9గంటల ఉచిత విద్యుత్ అందిస్తామన్న జగన్ రెడ్డి ఇప్పుడు కనీసం 4 గంటలు కూడా అందించడం లేదన్నారు. గతంలో కనీసం 7గంటలు అరకొరగా విద్యుత్ అందేదని.. అయితే ఇప్పుడు అది కూడా అందడం లేదన్నారు. ప్రతి గంటకు రెండు మూడు సార్లు కోతలు విధిస్తుండటంతో మోటార్లు కాలిపోతున్నాయన్నారు. ఒక్క నెలలోనే సుమారు 50మోటార్లు కాలిపోయాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇంత జరుగుతున్నా రైతులను పరామర్శించడం కానీ పొలాలను పరిశీలించే వారు ఒక్కరైనా ఉన్నారా నిలదీశారు. అధికారులు కానీ, ఎమ్మెల్యేలు కానీ పొలాల వైపు చూడలేదన్నారు. సీఎం జగన్ కు రైతుల కన్నీరు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యేలు మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు. లక్షల రూపాయలు పంటలు నష్టపోతున్న రైతులకు ఏం సమాధానం చెబుతారన్నారు. అసలే ఈ ఏడాది వర్షాలు లేక జనం అల్లాడిపోతున్నారని.. ఉన్న అరకొర నీటితో పంటలు పండించుకుంటే కనీసం కరెంటు ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సీఎం జగన్ కు ఎంత సేపు చంద్రబాబుకి ఎలా బెయిల్ రాకుండా చేయాలన్న దాని మీద ఉన్న ధ్యాస.. రైతులపై లేదన్నారు. ఇప్పటికైనా 9గంటల విద్యుత్ ఇవ్వకపోతే.. ఎన్ ఈ కార్యాలయాన్ని ముట్టడించేందుకు సైతం వెనుకాడబోమన్నారు?

# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం : మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి, అక్టోబర్ 12 : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి(ఓతినితిబబివతీ ఓజీశ్రీశ్రీజీతీవటటఎ) అన్నారు. కేసీఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధ సాధించిందని తెలిపారు. శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. దేశంలో కష్టాలన్నింటికి కాంగ్రెస్ పార్టీనే కారణమని విమర్శించారు.

కాంగ్రెస్, బీజేపీలతో ఒరిగేదేమీ ఉండదన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీలో చేరినవారిలో జీడిపల్లి జనార్ధన్‌రెడ్డి, హరిబాబు, నర్సింగ్‌రావు, అభిలాష్, నర్సజీ, పెంటోజీ, మల్లేశ్, మనోజ్‌కుమార్, సురేశ్, చింకు బాబు, వెంకటేశ్, ఎల్లం, శివవ్, బాబు, నర్సింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నారంరెడ్డి, వి.కుమార్‌యాదవ్, వర్ధన్ రాజు, తదితరులు ఉన్నారు.

# యువత భవిష్యత్తుకు అండగా నిలుస్తా

## -బీఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహా రావు
## -యువకులతో ఆత్మీయ సమావేశం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహా రావు నివాసంలో బుదవారం రాత్రి పట్టణానికి చెందిన యువకులతో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వందలాదిగా యువకులు తరలివచ్చారు. ఈ సంధ్భంగా పలువురు యువకులు మాట్లాడుతూఅభివృద్ధి ప్రధాత, బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్న నేత కేసీఆర్ వెంటే మేముంటామని, కారు గుర్తుకే ఓటేస్తామంటూ నినాదించారు. అనంతరం యువకులను ఉద్దేశించి లక్ష్మీ నరసింహ రావు మాట్లాడారు. ప్రపంచాన్ని మార్చే శక్తి యువతలో ఉందని, యువత అనుకుంటే ఏదైనా సాధ్యమేనని అన్నారు.

యువత భవిష్యత్తును బంగారుమయం చేయడమే తన సంకల్పమని,

యువత భవిష్యత్తుకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. వేములవాడ రూపురేఖలు మార్చేందుకే మీ ముందుకు వస్తున్నానని,

తిరుపతి వెంకన్న వలె రాజన్న ఆలయాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు. మంత్రి కేటీఆర్ కృషితో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగాయని,రాబోయే 5ఏండ్లలో క్షేత్రస్థాయిలో పెట్టుబడులు పెట్టి, గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు ఉపాధి కల్పించాలన్నదే బిఆర్.ఎస్ ప్రభుత్వ లక్ష్యమని,

వేములవాడ పట్టణ యువకుల సౌకర్యార్థం స్టేడియం, చిన్న పిల్లల కొరకు పార్క్ ఏర్పాటుకు కృషిచైర్ వర్సన్ రామతీర్థపు చేస్తానని, వేములవాడనుమాధవి-రాజు, ఎంపీపీ బండ వెన్నెలవాడగా తీర్చిదిద్దేందుకు నామల్లేశం యాదవ్, కౌన్సిలర్లు, పంతు కృషి చేస్తానని అన్నారు. ఈకో-ఆప్షన్ సభ్యులు, వార్డ్ కమిటీ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లాసభ్యులు, ముఖ్య నాయకులు, అధ్యక్షుడు తోట ఆగయ్య, మున్సిపల్‌కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): మెదక్ జిల్లాలోని ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల నెలవారి తనిఖీలో భాగంగా గురువారం కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచి తనిఖీ చేశారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అనుకోని రీతిలో ప్రమాదాలు సంభవించిన సమయాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన అగ్నిమాపక సామగ్రి, ఇతర పరికరాలనుఅందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.

ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు హర్దీప్ సింగ్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ వెంటే ఉంటాం.. ప్రతిజ్ఞ చేసిన ఎస్సీ కమ్యూనిటీ సభ్యులు

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటి నిజం ప్రతినిధి) వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ వెంటే ఉంటామని నగరంలోని 29వ డివిజన్ ఎస్సీ కమ్యూనిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ వచ్చే ఎన్నికల్లో దాస్యం వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ బూనారు. గురువారం వారు డివిజన్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో సమావేశమై రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకునేలా కార్యాచరణ గురించి చర్చించుకున్నారు. కార్యక్రమంలో 29వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, తాళ్లపల్లి రమేశ్, గొర్రె కుమార్, మైదం కరుణాకర్, మంద చంటి, గొర్రె అరుణ్‌కుమార్, మిద్దపాక ఆనంద్, ముత్యాల మహేందర్, మాదాసు ఎలీషా, తెలకలపల్లి సారంగం, ఆనగల సమ్మయ్య, రెండ్ల జంపయ్య, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యం సొసైటీ ఆధ్వర్యంలో మిల్లెట్స్ తయారీ

మహబూబాబాద్, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలో లక్ష్యం సొసైటీ ఆర్గనైజేషన్ సీఈవో లత ఆధ్వర్యం లో మిల్లెట తయారీ మిషన్లను నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, పెద్దవంగర స్టేట్ బ్యాంక్ మేనేజర్ కుమారస్వామితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారం భించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నాబార్డు సహకారంతో పెద్దవంగర, చిట్యాల, వడ్డేకొత్తపల్లి స్వయం సహాయక సంఘాల మహిళలకి మిల్లెట్ లతో వివిధ రకాల ప్రోడక్ట్ ల తయారీ విధానం పై ఆరు నెలలు శిక్షణ ఇచ్చి వాటిని మార్కెటింగ్ చేయుటకు నాలుగు రకాల మిషన్లను ఇవ్వడం జరిగిం దని అన్నారు. వాటిలో మిల్లెట్ల తయారీ కోసం పౌడర్ రూపంలో మార్చుటకు ఆరబెట్టుటకు సోలార్ డ్రైయ్యర్ ని ఉపయోగించుకోవాలని అన్నారు. పిల్లలు, పెద్దలు అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే ఈ మిల్లెట్స్ ని సరియైన పద్ధతిలో తయారుచేసి అందించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల అభివృద్ధి కొరకు లక్ష్యం సొసైటీ సీఈవో లత చాలా కష్టపడి ముందుకు తీసుకెళ్తున్నారని వారిని కొనియాడారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాలకు స్టేట్ బ్యాంకు వారు ఎల్లవేళలా సహకారం అందించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నంగారెడ్డి, అక్టోబర్ 12 (నేటినిజం ప్రతినిధి): అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నడుచుకోవాలని, ఎలాంటి పొరపాటుకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి కలెక్టర్ శరత్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో కి వచ్చిందని, ఎన్నికల కమిషన్ నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ఇంజనీరింగ్ శాఖలు చేపట్టిన వివిధ పనులలో గ్రౌండింగ్ అయి పనులు జరుగుతున్నట్లైతే, అట్టి పనులను చేయవచ్చని, కొత్త పనులను, కొత్తగా గ్రౌండింగ్ చేయకూడదని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. ఆయా ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారీగా వివిధ పథకాలలో చేపట్టిన పనులు, పూర్తైనవి, ప్రారంభమై పురోగతిలో వున్నవి, ఇంకా గ్రౌండింగ్ కాని పనుల వివరాలను వెంటనే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంప్ ఉండాలని, తాగునీటి సరఫరా సమస్యలు ఉన్నట్లయితే రెండు రోజుల లోగా ఆయా రిపేర్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఇంజనీరింగ్ శాఖల ఎస్.ఈ.లు, ఈ ఈ లు, డి ఈ లు, ఏ ఈ లు, డిఆర్ఓ నగేష్ ఆర్డీవో రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, పవన్‌లపై విరుచుకుపడ్డ జగన్

అమరావతి, అక్టోబర్ 12: వైఎస్ఆర్ సిపి అధినేత, ఎపి ముఖ్యమంత్రి జగన్ మరోసారి చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై విరుచుకుపడ్డారు.. ఈ ఇద్దరి నేతలపై వ్యక్తిగత విమర్శలు చేశారు.. "చంద్రబాబు, ఆయనను సమర్థించే నాయకులెవరూ ఏపీలో ఉండరు. ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ ఇల్లు కూడా హైదరాబాద్‌లోనే. కానీ, ఆ ఇంట్లో ఇల్లాలు మాత్రం ప్రతి 3 - 4 ఏళ్లకోసారి మారుతూ ఉంటారు. ఒకసారి లోకల్.. ఇంకోసారి నేషనల్.. మరోసారి ఇంటర్నేషనల్. ఆడవాళ్లన్నా.. పెళ్లిళ్ల వ్యవస్థ అన్నా.. పవన్‌కు గౌరవం లేదు" అని జగన్ అన్నారు.

సామర్లకోటలో వైఎస్ఆర్ జగనన్న కాలనీలో లబ్దిదారులకు సీఎం జగన్ గురువారం నాడు ఇళ్లను అందించారు. లబ్దిదారులతో కలిసి సామూహిక గృహ ప్రవేశాలను చేయించారు జగన్. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం జగన్ ప్రసంగిస్తూ, చంద్రబాబు ముఖం చూస్తే స్కాంలు, అవినీతి, జన్మభూమి కమిటీలు గుర్తుకు వస్తాయని చెప్పారు. తన ముఖం చూస్తే పేద ప్రజలకు అమలు చేసే స్కీంలు గుర్తుకు వస్తాయని సీఎం జగన్ చెప్పారు. చంద్రబాబు పేరు చెబితే గజదొంగల ముఠా, పెత్తందారి అహంకారం గుర్తొస్తుందన్నారు. 14 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబు పేదలకు ఇళ్లు ఎందుకు ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు.

ఈ 52 నెలల కాలంలో చంద్రబాబు నాయుడు ఒక నెల పాటు కంటిన్యూగా రాష్ట్రంలో కన్పించాడా అని సీఎం జగన్ ప్రశ్నించారు. కానీ ఇప్పుడు రాజమండ్రిలో కన్పిస్తున్నాడని సెటైర్లు వేశారు. .చంద్రబాబుకు,దత్తపుత్రుడికి, చంద్రబాబు తనయుడికి, చంద్రబాబు బావమరిదికి ఏపీలో ఇళ్లు లేదన్నారు. చంద్రబాబు ఇళ్లు పక్క రాష్ట్రంలోని హైద్రాబాద్ లో కన్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల పట్ల బాబుకు ఉన్న అనుబంధం ఇదే అని జగన్ చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో కూడ పేదలకు ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం చంద్రబాబు చేయలేదని ఆయన విమర్శించారు. కానీ తమ ప్రభుత్వ హయంలోనే కుప్పంలో ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణాలు చేసినట్టుగా జగన్ గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలిస్తే కులాల మధ్య సమతుల్యం దెబ్బతింటందని కోర్టుకు వెళ్తారని చంద్రబాబుపై జగన్ మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత మంచి చేసినా మంటలు పెట్టి కుట్రలు చేస్తున్నారన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు కూడ అనలేరని బాబు తీరుపై విమర్శలు చేశారు. కష్టమొచ్చినా, నష్టమొచ్చినా నిలబడే వాడే నాయకుడన్నారు. రాష్ట్రంలోని 87 శాతం ఇళ్లకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని జగన్ చెప్పారు

# శ్రీదేవి దశదినకర్మకు హాజరైన జిల్లా ఎస్పీ డా.వినీత్.జి

ఖమ్మం, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): గత నెల 30వ తారీఖున భద్రాచలం బందోబస్తు నిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో జారిపడి మరణించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి దశదిన కర్మకు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో కలిసి సహపంక్తి విందులో పాల్గొన్నారు. శ్రీదేవి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతి జిల్లా పోలీస్ శాఖకు తీరని లోటని మంచి అధికారిగా పేరు ప్రతిష్టలు సాధించుకున్నార ని అన్నారు. దురదృష్టవశాత్తు జరిగిన సంఘటన వలన శ్రీదేవిని కోల్పోవడం చాలా భాధాకరం అన్నారు. శ్రీదేవి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ.విజయ్ బాబు, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లాలోని సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేరళ మోడల్ స్కూల్స్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని సాయి నగర్ మరియు ఉపగడ్డ వీధిలో గల కేరళ మోడల్ స్కూల్స్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు ముఖ్యంగా విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి కోలాటం ఆడుతూ చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని భగవంతుని పువ్వులతో పూజిస్తాం మరి పూలనే పూజించే గొప్ప సంస్కృతి బతుకమ్మ పండుగ అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్స్ శ్రీమతి సతీ మనోజ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మాట్లాడుతూ... మన తెలంగాణ సాంస్కృతి సాంప్రదా యాలు, బతుకమ్మకు వాడే వివిధ రకాలైన పువ్వుల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బతుకమ్మ చుట్టూ ఆడుతూ, పాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, కముటం స్వప్న, మెంగళి కవిత, బీరెల్లి రస్మిత, కర్ల భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - వైఎస్ షర్మిల

సంగారెడ్డి, అక్టోబర్ 12(నేటినిజం ప్రతినిధి): గురువారం లోటస్ పాండు కేంద్ర పార్టీ కార్యాలయంలోవైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 119 స్థానాలలో వైయస్సార్ తెలంగాణ పార్టీ పోటీ చేస్తుందని, దివంగత మహానేత వైఎస్ఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాట్లాడారు.

రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనను తరిమి కొట్టడమే ఏకైక లక్ష్యంగా పెట్టుకుని వైయస్సార్ సువర్ణ పాలన తేవాలని కార్యకర్తలకు పార్టీ నాయకులకు ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షురాలు సత్యవతి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, సాయినాథ్ రెడ్డి, జిల్లా యువజన విభాగం యూత్ కోఆర్డినేటర్ ఆనంద్ గౌడ్, జిల్లా యువజన విభాగం రంగల్ల రమేష్, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సతీష్, జహీరాబాద్ నియోజకవర్గం యూత్ కోఆర్డినేటర్ మంతూరి దత్త రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారీ స్థాయి కమ్యూనిటీ ఉత్సవాలతో 7 సంవత్సరాలను వేడుక చేసుకుంటున్న థర్డ్ వేవ్ కాఫీ

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటినిజం ప్రతినిధి) కాఫీ-ఫస్ట్ ఖిఖీ బ్రాండ్ , థర్డ్ వేవ్ కాఫీ తమ 7వ వార్షికోత్సవాన్ని తమ వినియోగదారులు, పోషకులు, కళాకారులు మరియు సంగీతకారులతో జరుపుకుంది. తమ కస్టమర్ల తిరుగులేని మద్దతుకు కృతజ్ఞతగా, బ్రాండ్ తమ యాప్ అంబాసిడర్‌లు మరియు ఇన్‌ఫ్లుయెన్సర్‌లకు 7 సంవత్సరాల ప్రోత్సాహానికి ప్రతీకగా కాంప్లిమెంటరీ పానీయాలు మరియు ప్రత్యేకమైన సావనీర్‌లను బహుమతిగా ఇచ్చింది. ఈ పండుగ వారంలో ఏదైనా థర్డ్ వేవ్ కాఫీ కేఫ్‌లోకి అడుగుపెడితే, కస్టమర్‌లందరికీ చాక్లెట్‌లు, ట్రఫుల్స్ మరియు "7 సంవత్సరాల బ్రూయింగ్ హ్యాపీనెస్! అంటూ కృతజ్ఞతను తెలుపుతూ కార్డులు అందించబడ్డాయి. ఈ వేడుకలు అక్టోబరు 6 మరియు 7 తేదీల్లో 7 గురు కళాకారులతో 7 నగరాలకు చేరుకున్న గొప్ప సంగీత కార్యక్రమంగా సాగాయి. ఈ మ్యూజికల్ గాలా వివిధ కళాకారుల ప్రతిభను ప్రదర్శించింది. బ్రాండ్ ఏడు చిత్రాల శ్రేణిని కూడా ఆవిష్కరించింది, ప్రతి ఒక్కటి వారి విశేషమైన ప్రయాణానికి ప్రతీకగా ఒక ప్రత్యేకమైన భావోద్వేగాన్ని కలిగి ఉంటుంది. "సెవెన్ ఎమోషన్స్, సెవెన్ ఫిల్మ్స్" అనేది థర్డ్ వేవ్ కాఫీ యొక్క మైలురాయికి సంబంధించిన వేడుక మాత్రమే కాదు, సమాజానికి హృదయపూర్వక నివాళి. కేవలం పానీయం మాత్రమే కాకుండా, కాఫీ భావోద్వేగాలకు కాన్వాస్‌గా పనిచేస్తుంది-ఆనందం, ప్రేరణ, సౌకర్యం మరియు అంతకు మించినది. కాఫీ విప్లవంలో ముందంజలో ఉండటం మరియు భారతీయ వినియోగదారులకు కాఫీ అనుభవాన్ని పునర్నిర్వచించడం ద్వారా థర్డ్ వేవ్ కాఫీ నాణ్యత మరియు ఆవిష్కరణలకు ప్రసిద్ధి చెందింది. థర్డ్ వేవ్ కాఫీ తన ఏడు సంవత్సరాల ముఖ్యమైన మైలురాయిని వేడుక చేసింది. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశమూ హృదయాన్ని తాకింది. వారం రోజుల పాటు జరిగే ఈ వేడుక గత విజయాలను స్మరించుకోవడమే కాకుండా, ఉత్సాహభరితమైన భవిష్యత్తును కూడా తెలియజేసింది.

# కేంద్ర హోమంత్రి అమిత్ షా తో లోకేష్ భేటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:కేంద్ర హోమంత్రి అమిత్ షా తో భేటీలో జరిగిన కీలక విషయాలను మీడియాతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బేటి ఐనారు. ఈ సందర్భంగా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.." రెండు రోజుల క్రితం ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో సీఐడీ విచారణకు హాజరయ్యాను. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫోన్ చేశారు. హోంమంత్రి అమిత్ షా తన వద్దకు రమ్మన్నారని చెప్పారు. నేను నిన్న రాత్రి అమిత్ షా దగ్గరికి వెళ్లాను. చంద్రబాబుపై, నాపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన కేసుల గురించి అమిత్ షా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమిత్ షా దగ్గర చంద్రబాబు నాయుడు భద్రత అంశంపై ఆందోళనా వ్యక్తం చేశాను. అమిత్ షా కూడా కేసుల గురించి ఆరా తీశారు. 73 ఏళ్ల వయస్సు ఉన్న చంద్రబాబును జైల్లో పెట్టడంపై అమిత్ షా ఆరా తీశారు. చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైల్లో ఉన్నప్పుడు డి హైడ్రేషన్‌కి గురి అయ్యారని షా కు వివరించాను. జైల్లో మాజీ నక్సల్స్ ఉన్నారనే విషయాన్ని అమిత్ షా దృష్టికి తీసెకెళ్లాను. అన్ని కేసులు గురించి అమిత్ షా కు చెప్పాము. అమిత్ షా తో ఎలాంటి రాజకీయ అంశాలపై చర్చించ లేదు. ఎన్ని కేసులు , ఏ ఏ బెంచ్‌లో ఉన్నాయనే అంశాలను అమిత్ షా అడిగారు. ఓ మంత్రి సమక్షంలో ఒక వైసీపీ ఎంపీ బీజేపీయే చంద్రబాబు అక్రమ అరెస్ట్ వెనుక ఉందని చెప్పారు. జగన్ కూడా నేను విదేశీ పర్యటనలో ఉన్నప్పుడు చంద్రబాబును అరెస్ట్ జరిగిందని చెప్పారు.

# ఈ నెల 21న సింగపూర్‌లో బతుకమ్మ సంబురాలు

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటినిజం ప్రతినిధి) తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా జరుగనున్నాయి. ఈ నెల 14 నుంచి 21 వరకు తీరొక్కపువ్వులతో బతుకమ్మను పేర్చి అంగరంగ వైభవంగా సంబురాలను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 21న సింగపూర్‌లో (ఠ్రతినిణజీజూనీతీవ) పూలపండుగ వైభవంగా జరుగనుంది. దీనికి సంబంధించి సింగపూర్ తెలుగు సమాజం (ఠ్రూ) ఏర్పాట్లు చేస్తున్నది. అక్టోబర్ 21న సాయంత్రం 5 గంటల నుంచి స్థానిక టాంపనిస్ సెంట్రల్ పార్క్‌లో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఆడపడుచులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వహాకురాలు కురిచేటి స్వాతి కోరారు.

ప్రఖ్యాత గాయని వరమ్ ప్రత్యక్ష గానం.. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ నిలుస్తుందని ఎన్‌టీఎస్ అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. పూల పండుగలో పాల్గొనేవారందరి కోసం భోజన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఆకర్షణీయమైన బతుకమ్మలకు మూడు ప్రత్యేక బహుమతులు, లక్కీ విజేతకు 5 గ్రాముల బంగారం బహుమతిగా ఇస్తున్నామని కార్యదర్శి పొలిశెట్టి అనిల్ కుమార్ తెలిపారు. సింగపూర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి రవాణ సౌకర్యం కూడా (బస్) ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన ప్రోమో వీడియోను కూడా యూట్యూబ్‌లో విడుదల చేశారు.

# అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలకు శారదా పీఠాధిపతులకు ఆహ్వానం

అమరావతి, అక్టోబర్ 12:విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలకు రండి అంటూ వినయ పూర్వకంగా శారదా పీఠాధిపతులను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

విశాఖ శారదా పీఠాధిపతుల వారు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామిజీని, శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర స్వామిజీని విశాఖపట్నంలో గురువారం కలిసి దేవస్థానంలో అత్యంత వైభవంగా నిర్వహించు శ్రీ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా ఆలయంనకు విచ్చేయవలసినదిగా కోరుచూ వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ దసరా మహోత్సవములు -2023 ఆహ్వాన పత్రికను, శ్రీ అమ్మవారి ప్రసాదములును ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ వైదిక సిబ్బంది అందజేశారు.

# వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్: బాల్య వివాహాల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి ఒక బ్లూప్రింట్

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటి నిజం ప్రతినిధి) అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని (అక్టోబర్ 11), 'వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్: టిప్పింగ్ పాయింట్ టు ఎండ్ చైల్డ్ మ్యారేజ్' పేరుతో శ్రీ భువన్ రిభు రచించిన పుస్తకం, తెలంగాణాలోని 8 జిల్లాల్లో ఏకకాలంలో ఆవిష్కరించబడింది. లక్షలాది మంది మైనర్ బాలికలకు వివాహాలు జరుగుతుండగా, బాల్య వివాహాల బారి నుంచి భారత్‌కు విముక్తి కలగడం సుదూర స్వప్నంగా కనిపిస్తుంది. అయితే గేమ్-ఛేంజర్‌గా మారగల ఈ కొత్త పుస్తకం, 2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహ రహితంగా ఎలా మార్చాలనే దానిపై బ్లూప్రింట్‌ను అందిస్తుంది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న 'బాల్య వివాహ రహిత భారట్' ప్రచారంలో భాగంగా ఈ పుస్తకం ఆవిష్కరించబడింది. ప్రముఖ బాలల హక్కుల కార్యకర్త మరియు మహిళలు మరియు పిల్లల రక్షణ కోసం పనిచేస్తున్న రచయిత భువన్ రిభు మరియు భారతదేశంలో అత్యంత ప్రముఖ న్యాయవాదులలో ఒకరు. దేశంలో బాలల హక్కుల పరిరక్షణ మరియు రక్షణ కోసం పనిచేస్తున్న 160 సంస్థలకు భువన్ రిభు సలహాదారుగా ఉన్నారు. ఈ పుస్తకం భారతదేశం నుండి బాల్య వివాహాలను నిర్మూలించడానికి ఆలోచనలు, ఫ్రేమ్‌వర్క్ మరియు కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది మరియు 300 కంటే ఎక్కువ బాల్య వివాహాల ప్రాబల్యం ఉన్న జిల్లాలలో పౌర సమాజ సంస్థలు మరియు మహిళా కార్యకర్తలు నేతృత్వంలోని బాల్య వివాహ రహిత భారత ప్రచారంలో ఇది ఒక కీలక మైలురాయి. బాల్య వివాహాల నుండి బయటపడినవారు మరియు చట్ట అమలు సంస్థలు మరియు పౌర సమాజ సంస్థల ప్రముఖులు ఈ పుస్తకాన్ని లాంచనంగా విడుదల చేశారు. బాల్య వివాహాలను 2006 నుండి 50% నుండి 23.3%కి తగ్గించడం ద్వారా భారతదేశం బలమైన పురోగతిని సాధించింది. అయినప్పటికీ, పరిస్థితి ఇప్పటికీ సవాలుగానే కనిపిస్తోంది. యూనిసెఫ్ అంచనాల ప్రకారం, పురోగతి ప్రస్తుత స్థాయిలో కొనసాగితే, 2050 వరకు భారతదేశం అంతటా కనీసం లక్షలాది మంది బాలికలు బాల్య వివాహాలకు బలి అవుతారు. జాతీయ బాల్య వివాహాల ప్రాబల్యం స్థాయిలను 2030 నాటికి 5.5 శాతానికి తగ్గించడం సాధ్యమవుతుందని ఈ పుస్తకం అభిప్రాయ పడింది.

# కాంగ్రెస్ ఎన్నికల సమన్వయ కమిటీ ఏర్పాటు-జానారెడ్డికి చోటు

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటినిజం ప్రతినిధి) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశాన్ని నేరుగా పర్యవేక్షిస్తోంది. తాజాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది హైకమాండ్. సభ్యులుగా మాణిక్ రావు థాక్రే , జానారెడ్డి, దీపాదాస్ మున్షీ, మీనాక్షి నటరాజన్‌లను నియమించింది. అలాగే చేవేళ్ల లోక్‌సభ నియోజకవర్గానికి ఏఐసీసీ పరిశీలకుడిగా ఎంకే విష్ణుప్రసాద్‌ను నియమించింది .

కాగా.. దూకుడు మీదున్న కాంగ్రెస్ ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని చూస్తోంది. ఈ క్రమంలోనే వామపక్షాలతో కలిసి ముందుకు నడవాలని నిర్ణయించుకుంది. అయితే, వామపక్ష, కాంగ్రెస్ మధ్య సీట్ల చర్చల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లా హస్తం సీనియర్ నేతలను ఆందోళనకు గురవుతున్నారు. ఖమ్మం జిల్లాలో కేవలం మూడు జనరల్ స్థానాలు మినహా కాంగ్రెస్ టికెట్ల కోసం చాలా మంది ఆశావహులు ఉన్నారు. ఇతర పార్టీల నుంచి ఇటీవల పార్టీలో చేరిన టికెట్ ఆశావహులతో పాటు ఇప్పటికే టికెట్ల కోసం ఆశావహులు చాలా మంది ఉన్న తరుణంలో వామపక్షాలకు పోటీ చేయడానికి కొన్ని సీట్లు కేటాయించడం కాంగ్రెస్ కు కష్టకాలమే అని చెప్పాలి.

అయితే సీపీఐ, సీపీఎంలకు చెరో రెండు టికెట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ అంగీకరించినట్లు సమాచారం. వామపక్షాలు కూడా ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో సీట్లు అడుగుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎస్టీలకు ఐదు, ఎస్సీలకు రెండు స్థానాలు రిజర్వు చేయడంతో పాటు పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం మూడు జనరల్ స్థానాలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో మునుగోడు, ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం కావాలని సీపీఐ కోరుతోంది. ఖమ్మం జిల్లాలో భద్రాచలం, నల్లగొండ జిల్లా మిర్యాలగూడను సీపీఎం కోరుతోంది. ఇప్పటికే భద్రాచలంలో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఉన్నారు. సిట్టింగ్ సీటు ఇవ్వకపోతే వీరయ్యకు మరో సీటు ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా చిక్కుముడులున్న నియోజకవర్గాల పంచాయితీలను పరిష్కరించేందుకు, నేతల మధ్య సమన్వయం కుదిర్చేందుకు ఈ కమిటిని ఏర్పాటు చేసింది.

# నేను అధికారులను దూషించినట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవం : ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): తాను అధికారులను దూషించినట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవం అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పష్టం చేశారు. మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. పాత వీడియో నాను , సోషల్ మీడియాలో పోస్ట్ చేసి తాజా వీడియోగా చిత్రీకరించేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే సత్తాలేని కొన్ని పార్టీలు, ఒక సెక్షన్ ఆఫ్ మీడియా ఈ ప్రచారానికి తెరలేపింది. ఆ వీడియో 2019 నాటిదని తెలిపారు. అప్పుడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొందరి అధికారుల తీరుకు నిరసనగా తాను ఆ మాటలు మాట్లాడానని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

ఆ కామెంట్స్ చేసిన సందర్భంలో తాను ఎమ్మెల్సీగా లేనని తాతా మధు స్పష్టం చేశారు. కావాలని తనను టార్గెట్ చేసి ఈ రకమైన ప్రచారానికి ఒడిగట్టారని భావిస్తున్నాను. పాత వీడియోను, కొత్త వీడియోగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. బహిరంగంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి అధికారుల తాటతీస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్న రేవంత్ రెడ్డి లాగా తాము బరితెగించి లేము. పదేపదే తెలంగాణ అధికారుల మనోభావాలను దెబ్బతీస్తున్న రేవంత్ రెడ్డి సంగతి ప్రజలు గమనిస్తున్నారు. అప్పటి పరిస్థితుల్లో కార్యకర్తల రక్షణ కోసం మాత్రమే అలా మాట్లాడాను తప్ప అధికారులను కించపరిచే ఉద్దేశం తనకు లేదని ఎమ్మెల్సీ తాతా మధు స్పష్టం చేశారు.

# కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 12:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన మా ఊరి బతుకమ్మ, బంగారు బతుకమ్మ, చిట్టి బతుకమ్మ నృత్యాలు చాలా ఆకర్షిం చాయి . తెలంగాణ సాంస్కృతిక సంప్రదాలకు ప్రతికైన బతుకమ్మ పండుగ ప్రజలందరూ సంతోషంగా జరుపుకో వాలని, బతుకమ్మ యొక్క గొప్పతనాన్ని బతుకమ్మ పండుగ ఎందుకు నిర్వహించుకుంటామని దానికి సంబంధించి వివరాలను విద్యార్థులకు తెలియజేస్తామని, స్కూల్ లో ప్రతి పండుగలను జరుపుతామని అలాగే ఈ సంవత్సరం కూడా బతుకమ్మ పండుగ ముందస్తుగా నిర్వహిస్తున్నామని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హెచ్ఎండీఏకు బిడ్డర్లు ఝలక్..

## -ఇప్పటికే 6 లేఅవుట్లలో 497 మంది డిఫాల్టర్లుగా తేలిన బిల్డర్లు

## -రూ. 4.5 కోట్ల ధరావతు సొమ్మును జప్తు చేసిన హెచ్ఎండీఏ

హైదరాబాద్ అక్టోబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: హెచ్ఎండీఏకు బిడ్డర్లు ఝలక్ ఇస్తున్నారు. ఈ-వేలంలో పాట పాడి డబ్బులు చెల్లించకుండా డిఫాల్టర్లుగా మారిపోతున్నారు. ఇప్పటికే 6 లేఅవుట్లలో 497 మంది డిఫాల్టర్లుగా తేలారు. నిర్ణీత గడువు కంటే ఎక్కువ టైమ్ ఇచ్చినా మిగతా వాయిదాలు చెల్లించలేదు. దీంతో ఆ ప్లాట్ల ధరావతు రూ. 4.5 కోట్ల సొమ్మును హెచ్ఎండీఏ జప్తు చేసింది. ఒక్క మోకిలలోనే 148 డిఫాల్టర్లు ఉన్నారు. షాబాద్‌లో 50 ప్లాట్లకుగాను కేవలం 10 మందే చెల్లింపులు చేశారు. తొర్రూరులో 504 ప్లాట్లకు 114 మంది డిఫాల్టర్లుగా తేలారు. 6 నెలల్లో మోకిల, వేడిపల్లి, బాచుపల్లి, బహదూర్పల్లి, తొర్రూరు, షాబాద్ ప్రాంతాల్లో వెయ్యికి పైగా ప్లాట్లను హెచ్ఎండీఏ వేలం వేసింది.

# తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం - సునీల్ ధియోధర్

హైదరాబాద్, అక్టోబర్ 12(నేటినిజం ప్రతినిధి) తెలంగాణలో ఒంటరిగానే పోటీచేస్తామని బీజేపీ నేత సునీల్ ధియోధర్ తేల్చి చెప్పారు. గురువారంనాడు బీజేపీ నేత సునీల్ ధియోధర్ ఖమ్మంలో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో ఎవరితో తాము పొత్తు పెట్టుకోవడం లేదన్నారు. తాము తెలంగాణ ప్రజలతోనే పొత్తు పెట్టుకుంటామని చెప్పారు. . కేంద్ర పథకాలను తమ పథకాలుగా కేసీఆర్ చెప్పుకుంటు ఒక స్టిక్కర్ బాబులా మారారంటూ విమర్శించారు.. తెలంగాణ నుండి కేసీఆర్ ను బయటకు పంపించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఆశీర్వాదం ఇస్తారని ఆయన ధీమాను వ్యక్తం చేశారు.




Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.